# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి
సంపుటి: 2 సంచిక: 247

సోమవారం,
జూలై 08, 2024

పేజీలు: 8
వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI


## వాదనలు అనవసరం!

- ఏపీ సీఎస్, అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్, భట్టి స్పష్టీకరణ
- వివాదాల పరిష్కారం కోసమే సమావేశమయ్యాం కూర్చుని పరిష్కరించుకుందాం...
- కమిటీలు వేసుకుందామని సూచన
- ఇరు రాష్ట్రాల ప్రజాప్రతినిధులు పరస్పరం గౌరవించుకునేలా ప్రోటోకాల్ అమలుకు నిర్ణయం
- ఆస్తుల సంస్థకాలు, విద్యుత్ బకాయిలను ప్రస్తావించిన ఏపీ సీఎస్
- టీటీడీలో, కోస్తా తీర ప్రాంతంలో వాటాల అంశాన్ని ప్రస్తావించిన తెలంగాణ సీఎస్
- తిరిగి వెళ్లే సమయంలో చంద్రబాబు, రేవంత్ మధ్య ముచ్చట్లు

8



హైదరాబాద్: 'విభజన' సమస్యలకు సంబంధించి వాదనలు అనవసరమని... వివాదాల పరి ష్కారం కోసమే సమావేశం ఏర్పాటు చేసుకున్నా మని ఆంధ్రప్రదేశ్ సిఎస్, అధికారులకు తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేసినట్టు తెలిసింది. వాదనలతో కాకుండా చర్చలతోనే పెండింగ్ సమస్యలను పరిష్కరించుకుందామని పేర్కొన్నట్టు సమాచారం. విభజన సమస్యల పరిష్కారం ఎజెండాగా హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో ఇరు రాష్ట్రాల సీఎంలు రేవంత్రెడ్డి, చంద్రబాబు, మంత్రులు, అధికారులు శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఏపీ సీఎం చంద్రబాబు తొలుత మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారం కోసం తాను లేఖ రాసిన వెంటనే సానుకూలంగా స్పందించి సమావేశం ఏర్పాటు చేయడం పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## 23న కేంద్ర బడ్జెట్

### 22 నుంచి ఆగస్టు 12 వరకు పార్లమెంట్


### కీలక నిర్ణయాలు, ప్రతిపాదనలకు ఛాన్స్

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

పార్లమెంటు బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. ఆ వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ లో వెల్లడించారు. బడ్జెట్ సమావేశాల తేదీలకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారని వెల్లడించారు. జూలై 22 నుంచి ఆగస్ట్ 12 వరకు బడ్జెట్ సమావేశాలు జరుగుతాయన్నారు. 2024-25 సంవత్సరానికి గానూ పూర్తి స్థాయి కేంద్ర బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఈ నెల 23న ప్రవేశపెడ్తారు. "భారత ప్రభుత్వ సిఫారసు మేరకు 2024 జూలై 22 నుంచి 2024 ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాల కోసం పార్లమెంటు ఉభయ సభలను సమావేశపరిచే ప్రతిపాదనకు గౌరవ రాష్ట్రపతి ఆమోదం

### ఉత్తరాఖండ్, మహారాష్ట్రాలలో భారీ వర్షాలు

హైదరాబాద్ : దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు తలాకుతలం చేస్తున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి.



### 6 రోజుల పాటు సోషల్ మీడియాపై నిషేధం!

పాకిస్తాన్ లోని పంజాబ్ ప్రావిన్స్‌లో ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు 'యూట్యూబ్, వాట్సాప్' సహా సోషల్ మీడియాపై నిషేధం విధించింది.
పాకిస్థాన్‌లో 17న మొహర్రం అషురా జరుపుకుంటారు. దీనికి సంబంధించి పంజాబ్ ప్రావిన్స్‌లో 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు సోషల్ మీడియాపై నిషేధం విధించారు.పాకిస్తాన్ లోని పంజాబ్ ముఖ్యమంత్రి మర్యమ్ నవాజ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ విషయాన్ని ప్రకటించింది.

## సయోధ్యా?.. సమరమా?.. తొలి సమావేశాల్లోనే ఢీ అంటే ఢీ

- దుందుడుకు స్వభావంతోనే బీజేపీ
- పోరుకు సిద్ధమైన ఇండియా కూటమి
- కీలక అంశాలను ప్రస్తావించని మోదీ
- బీజేపీని దీటుగా నిలదీసిన ప్రతిపక్షం
- రానున్న రోజుల్లోనూ అదే తీరు?

8



### కల్తీ సారా ఘటనపై సీబీఐ దర్యాప్తుకు డిమాండ్

తమిళనాడులోని కళ్లకురిచి జిల్లాలో నాటు సారా తాగి దాదాపు 60 మంది మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి డిమాండ్ చేశారు.

కళ్లకురిచి ఘటనపై రాష్ట్ర పోలీసులు విచారణ చేపట్టారని, అయితే రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపడితే నిజమైన దోషులకు శిక్షపడదని అన్నారు. ఈ ఘటనపై సీబీఐ విచారణ జరిపించి నిజమైన దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

### కుల్గామ్ జిల్లాలో ఎన్‌కౌంటర్లు.. నలుగురు ఉగ్రవాదులు హతం.. ఇద్దరు సైనికుల వీరమరణం..!

జమ్మూ కశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాదులతో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఇద్దరు సైనికులు వీరమరణం పొందారు. ఆయా ఘటనల్లో నలుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చాయి. మరో నలుగురు ఉగ్రవాదులు దాక్కున్నట్లుగా అనుమానిస్తున్నారు.
జిల్లాలోని రెండువేర్వేరు చోట్ల ఉగ్రవాదులు ఉన్నారనే పక్కా సమాచారం మేరకు భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం కార్డన్ సెర్చ్ ప్రారంభించాయి. మోదెర్గామ్ గ్రామంలో కనీసం ఇద్దరు ఉగ్రవాదులు ఓ ప్రదేశంలో దాక్కున్నారని సీఆర్‌పీఎఫ్, సైన్యం, స్థానిక పోలీసుల సంయుక్త బృందం తనిఖీలు మొదలుపెట్టాయి.

## తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది

- తెలంగాణ గడ్డపై టీడీపీకి పూర్వవైభవం తీసుకొస్తాం...
- హైదరాబాద్ లో టీడీపీ చేసిన అభివృద్ధిని తర్వాతి ప్రభుత్వాలు కొనసాగించాయి
- తెలుగు రాష్ట్రాలు రెండు పరస్పరం సహకరించుకుని అభివృద్ధి చెందాలి
- గొడవలతో కాదు చర్చలతో విభజన సమస్యలు పరిష్కారం కావాలి
- ఏపీని విధ్వంసం చేసిన భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తాం
- మరొక జన్మంటూ ఉంటే తెలుగు గడ్డపైనే పుడతా
- టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు
- ముఖ్యమంత్రిగా నాలుగో సారి బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఎన్టీఆర్ భవన్ కు చంద్రబాబు
- చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన తెలంగాణ నేతలు, కార్యకర్తలు



– తెలుగుజాతి ఉన్నంత వరకు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉంటుందని టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తామని స్పష్టం చేశారు. నాలుగో సారి సీఎం అయ్యాక తొలిసారి హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు చంద్రబాబు నాయుడు వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. "నా గెలుపు కోసం తెలంగాణలోని కార్యకర్తలు, నాయకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా పని చేశారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించింది తెలంగాణ గడ్డపైనే అని గుర్తు చేశారు. అధికారం కోసం ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాలేదని చంద్రబాబు నాయుడు గారు తెలిపారు. తెలుగు జాతికి అన్యాయం జరుగుతుంటే కాపాడుకోవాలన్న ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజల సమక్షంలోనే పార్టీకి తెలుగుదేశం అని నామకరణం చేశారని చెప్పుకొచ్చారు. ఇక్కడి కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే మళ్లీ టీడీపీకి తెలంగాణ గడ్డపై పూర్వవైభవం వస్తుందనిపిస్తోందని అన్నారు. ఉమ్మడి ఏపీ రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. తెలంగాణ, ఏపీ నాకు రెండు కళ్లు లాంటివి. రెండు ప్రాంతాల ప్రయోజనాలే లక్ష్యంగా టీడీపీ పని చేస్తోంది. తెలుగు జాతి ఐకమత్యంగా ఉండాలనే ఆలోచించా... చివరి రక్తం బొట్టు వరకూ తెలుగుజాతి కోసం పని చేస్తానని ఈ సంధర్బంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

### తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుజాతి ఉంటుంది

తెలుగు జాతికి ఎన్టీఆర్ గౌరవం తెచ్చారు. తెలుగు వారిని ప్రపంచానికి చాటి చెప్పి ఆత్మగౌరవాన్ని పెంచారు. కరణం, పటేల్ పట్వారీ వ్యవస్థలను అన్న ఎన్టీఆర్ గారే రద్దు చేసి అనేక సంస్కరణలను తెలంగాణ ప్రజల కోసం తీసుకొచ్చారు. పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేయడంతో తెలంగాణ ప్రజలకు పూర్తి స్థాయిలో స్వాతంత్ర్యం వచ్చిందన్న సంతోషంలో ఉన్నట్లు చంద్రబాబు గారు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వెనకబడిన వర్గాలు బాగు పడ్డాయంటే అది ఎన్టీఆర్ చొరవతోనే అని గుర్తు చేసిన

ఆయన పరిపాలనలో అనేక సంస్కరణలు తెచ్చి సంక్షేమానికి నాంది పలికినట్లు వివరించారు. 2004 నుండి 20 ఏళ్ల పాటు తెలంగాణలో అధికారంలో లేకపోయినా కార్యకర్తల్లో పట్టుదల ఏమాత్రం తగ్గలేదని అన్నారు. టీడీపీ పట్ల కార్యకర్తల్లో రోజురోజుకూ అభిమానం పెరుగుతోందని.. నాయకులు పోయినా కార్యకర్తలు ఇప్పటికీ పసుపు జెండాని విడవలేదని అన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం జెండా ఈ ప్రాంతంపై రెపరెపలాడుతుంది. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ ఉంటారని హర్షం వ్యక్తం చేశారు.

## ఫామ్‌హౌస్ కలలు.. ట్విటర్ పిట్ట కథలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అధికారం కోల్పోయి.. లోక్‌సభ ఎన్నికల్లో సున్నా సీట్లకు దిగజారిపోయి.. వరుసగా సాగుతున్న ఎమ్మెల్యేల వలసలతో ఆగమాగమవుతున్న క్రమంలో పార్టీ నేతలతో ఫామ్ హౌస్ వరుస భేటీలు.. చెబుతున్న మాటలు ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వర్గాలలో విశ్వాస పరీక్షకు నిలబడ్డాయి. ఉద్యమకాలంలో తెలంగాణ ప్రజల ఆకాంక్ష స్వరాష్ట్ర సాధన ఉద్యమ సారధిగా కేసీఆర్ చెప్పిన మాటలకు తలాడించి వెంట నడిచి, రెండు పర్యాయాలు అధికార పీఠాన్ని అప్పగించిన తెలంగాణ సమాజమే పదేళ్ల ఆయన పాలనా వైఫల్యాల పట్ల విసుగెత్తి గద్దె దించారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన జూకల్ ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి: కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఆదివారం నాడు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను జూకల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తుందని అని ఆయన అన్నారు. బీదవారికి కళ్యాణ లక్ష్మి చెక్కులతో ఎంతో ఉపయోగమని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 64వ సారి రక్తదానం చేసిన రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 7: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రం చిల్లర్గి గ్రామంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మదినోత్సవం సందర్భంగా పిట్లం మండలం చిల్లర్గి యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో 64వసారి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు సంజీవరెడ్డి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్ల రాజు, మురళీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి,ఎన్,ఆర్,కె,ఎస్, రాష్ట్ర అధ్యక్షులు ఐలన్న జన్మదిన వేడుకలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 7): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో భవనం నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న జన్మదిన వేడుకలు అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సీమోన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఐలన్న కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారికి అండగా నిలుస్తున్న వ్యక్తి అని కొనియాడారు. అదేవిదంగా ప్రతి కార్మికుడికి భరోసా కలిగించే విధంగా లేబర్ కార్డులు అందించే దిశలో పనిచేస్తున్న వ్యక్తి ఐలన్న అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిచంద్ర, రాష్ట్ర కో కన్వీనర్ నీరంజన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సూర్యనారాయణ, వెంకటయ్య, అర్జున్, తిరుపతయ్య, సాంబయ్య, రామచందర్, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని ఎమ్మెల్యేకు వినతి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 7): డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని కోరుతూ ఆదివారం డీఎస్సీ అభ్యర్థులు స్థానిక నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణని కలిసి వినతిపత్రం సమర్పించారు డిఎస్సి పరీక్షకు తక్కువ సమయం ఉన్నందున పరీక్షకు ప్రిపేర్ కావడం ఇబ్బందిగా మారుతుందని అభ్యర్థులపై ఒత్తిడి పెరుగుతుందని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి డీఎస్సీ పరీక్షను వాయిదా వేయించాలని అభ్యర్థులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణని కోరారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 7): ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సంతకాసిం అచ్చంపేట పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఎంఆర్పిఎస్ జెండాను ఎగరవేసి అనంతరం కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి నుంచి 30 ఏళ్లు గడుస్తుందని హక్కుల సాధనకై నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా ఇంచార్జీ బుక్కపురం మహేష్ మాదిగ మరియు సీనియర్ నాయకులు జిలకర సాంబయ్య, కొంకి విజయ్, ఉల్పర శ్రీరాములు, మల్లయ్య, సిఎచ్.వెంకటయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల రాజగోపాల్, గుద్దటి బాలరాజు, కొండల్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుద్దటి ప్రవీణ్ మాదిగ, గాలిగూటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం ఎస్ ఎఫ్ నాయకుడు శ్రీకాంత్, రాజు, అనిల్, శంకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం




తెలంగాణ కెరటం,సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: ప్రభుత్వాలు ఎన్నో డబ్బులు ఖర్చు పెట్టి ప్రజల సౌకర్యార్థం రోడ్లు వేయడం జరుగుతుంది రోడ్డు డ్యామేజ్ కావడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు,సీసీ రోడ్లపై నడిపడం వల్ల రోడ్లు డ్యామేజి అవుతాయాని అలా ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో బీటీ రోడ్లు, సీసీ రోడ్లపై నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరిగైన సుఖవంతమైన ప్రయాణం కోసం రోడ్లను ఏర్పాటు చేసిందని కొందరు ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పని చేయడానికి కేజ్ వీల్స్‌ను రోడ్లపై ఉపయోగించడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని కాబట్టి ట్రాక్టర్ యజమానులు పొలాల్లో పనుల నిమిత్తం వెళ్ళేటప్పుడు తమ ట్రాక్టర్లను కేజ్ వీల్స్ తో రోడ్డుపై నడపవద్దని అలా నడపడం వల్ల రోడ్డు డ్యామేజై రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది, ట్రాక్టర్ కేజ్ వీల్స్ తో రోడ్లపైకి వచ్చే ట్రాక్టర్ యజమానులపై మోటారు వాహన చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కాబట్టి ఈ విషయాన్ని ట్రాక్టర్ యజమానులు గమనించాలని అన్నారు. ట్రాక్టర్ యజమానులు బాధ్యతాయుతంగా నడుచుకొని ట్రాక్టర్ ట్రాలీలలో క్రేజ్ వీల్స్ తీసుకొని వెళ్లి వ్యవసాయ పనులు చేసుకోవాలని సూచించారు.

# పైపు లైన్ పనులను ప్రారంభించిన డిప్యూటీ మేయర్..

**- సొంత నిధులతో కాలనీ అభివృద్ధి..**





మేడ్చల్ మల్కాజిగిరి / జవహర్ నగర్, జూలై 7 (తెలంగాణ కెరటం): కాప్రా మండలం జవహర్ నగర్ లోని సంతోష్ నగర్, పాపయ్య నగర్ కాలనీలలో 2 లక్షల వ్యయంతో కూడిన భూగర్భ డ్రైనేజీ పనులను డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. రాబోయే రోజుల్లో డివిజన్ కు మరిన్ని నిధులు తీసుకువచ్చి డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గొడుగు వేణు, ముదిరాజ్ నాయకులు దొంత గాని కోటేష్ గౌడ్, గుండ్రాతి కృష్ణ గౌడ్, రంగ శ్రీమన్నారాయణ, శిల్పి బాలు, నర్సింలు డివిజన్ మహిళలు భారతి పద్మ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి



తెలంగాణ కెరటం: సిర్గాపూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 7: నారాయణఖే నియోజకవర్గం సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామ అప్పుడు కీర్తిశేషులు బస్వారాజ్ స్వామి కుమారుడు సచిన్ స్వామి కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి ముందుగా చిన్నారికి ఆశీర్వదిస్తూ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారితో గుండెరావ్ పాటిల్. విఠల్ రావ్ పాటిల్ మాజీ సర్పంచ్ లు .అంజిరెడ్డి వైస్ చేర్మెన్. బి రాజు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు. జ్ఞానేశ్వర్ పాటిల్ శ్రీనివాస్ స్వామి.సురేష్ .తదితరులు పాల్గొన్నారు

# దండోరా రథోత్సవాలకు బయలుదేరిన నర్సాపూర్ టి ఎస్ ఎం ఆర్ పి ఎస్ నాయకులు



తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి : నేడు హైదరాబాద్ లో నిర్వహించే ఎం ఆర్ పి ఎస్ 30 సంవత్సరంల రాథోస్సవలకు నర్సాపూర్ శాఖ నుండి ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ ఎఫ్ నాయకులు విజయవంతం చేయానికి బయలుదేరారు ఈ కార్యక్రమం లో టి ఎస్ ఎం ఆర్ పి ఎస్ జాతి ఉపాధ్యక్షులు పూర్ర ప్రభాకర్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి సంజీవులు, మాదిగ, నర్సాపూర్ మండల అధ్యక్షులు జమునగాల్ల కుమార్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పూర్ర మహేష్ మాదిగ, ఎం ఎస్ ఎస్ కన్వీనర్ మశివానోళ్ల నాగరాజు మాదిగ, చంద్రకాంత్, దశరథ్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు పాల్గొన్నారు

## జుక్కల్ ఎమ్మెల్యే సమక్షంలో పోచారం గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 7: కామారెడ్డి జిల్లా జూకల్ నియోజకవర్గం పెద్ద కొడుపగల్ మండలం పోచారం గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు జూకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. వారికి ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## 48 వార్డులో మాస్ క్లీనింగ్ చేయిస్తున్న కౌన్సిలర్ సయ్యద్ అన్వర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 7: కామారెడ్డి పట్టణంలోని 48 వ వార్డులో మురికి కాలువాలను క్లీన్ చేయిస్తున్న కౌన్సిలర్ సయ్యద్ అన్వర్ మాట్లాడుతూ, వానకాలం నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కామారెడ్డి పరిశుద్ధ నిర్వహణకు అత్యంత ప్రాధాన్య ఇస్తున్నానని మరియు 15మంది పరిశుద్ధ కార్మికులను పెట్టి దగ్గరుండి మాస్ క్లీనింగ్ చేయించారు మరియు మురుగు కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు ఖాళీ స్థలాల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అలాగే మాస్ క్లీనింగ్ కొరకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో, కౌన్సిలర్ సయ్యద్ అన్వర్ జవాన్, బాబు మరియు పరిశుద్ధ కార్మికుల పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు (మాజీ) ఘనసన్మానం



**బిజెపి రాష్ట్ర కార్యాలయం నాంపల్లిలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు శ్రీ గంధమల్ల ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఓబిసి మోర్చా పదాధికారులతో రంగుల శంకర్ కలిసి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు.**

మేడ్చల్ మల్కాజిగిరి/ ఘట్కేసర్, జూలై 7 (తెలంగాణ కెరటం): మేడ్చల్ జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ గా ఘటకేసర్ మండల పరిషత్ ఉపాధ్యక్షురాలి గా సేవలందించిన మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి, కర్రె జంగమ్మలతో పాటు మండల పరిధిలోని ఎంపీటీసీల పదవీ కాలం ముగిసిన సందర్భంగా వారిని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం అందరికి రాదని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చేసిన సేవ తరతరాలు గుర్తుంటుందని అన్నారు

## కర్ణాటకలో భారీగా పెరుగుతున్న డెంగీ కేసులు

కర్ణాటకలో డెంగీ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 7,000కు పైగా డెంగీ కేసులను అధికారులు గుర్తించారు. వారిలో ఆరుగురు మృత్యువాత పడ్డారు. రాష్ట్ర రాజధాని ఒక్క బెంగళూరులోనే అత్యధికంగా 1,908 డెంగీ కేసులు నమోదయ్యాయని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇతర జిల్లాల వారీగా చూస్తే చిక్కమగళూరులో 521, మైసూర్‌లో 496, హావేరిలో 481 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.

# డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

- శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మొక్కలను నాటిన
- బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రజలది జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బిజెపి నాయకుడు మోహన్ సాగర్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని 22 వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ .. ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు , ఇద్దరు ప్రధానులు మరియు రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదు అని కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దుకై ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ, జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్రీ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అన్నారు. అఖండ భారతానికి,దేశ ఐక్యత కు నాంది పలికిన గొప్ప మేధావి అని అన్నారు. అదేవిదంగా దేశంలో మూడోసారి బీజేపీ అధికారం లోకి వచ్చిందంటే దానికి కారణం పూర్వంలో సిద్ధంతాలతో కూడిన జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ వల్లనే అని అన్నారు. అలాగే డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా మోదీ పిలుపు మేరకు బిజెపి నాయకుడు మోహన్ సాగర్ ఆధ్వర్యంలో 22వ వార్డులో పూలు, పండ్ల మొక్కలను నాటడం జరిగిందని రాబోయే కాలంలో కాంగ్రెస్కు వనపర్తిలో రోజురోజుకి మన గడ లేకుండా పోతుంది మొన్న జరిగిన ఎంపీ ఎలక్షన్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఎనిమిది సీట్లను కైవసం చేసుకున్నది బిజెపి అదేవిధంగా మరి వనపర్తి మున్సిపాలిటీలో కేవలం అధికారం ఉన్నప్పుడే పార్టీలు మారుతారు వారికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు ప్రజలు అన్ని గమనిస్తున్నారు

వనపర్తి మున్సిపాలిటీని కైవసం చేసుకునే దిశగా భారతీయ జనతా పార్టీ అడుగులు వేస్తుంది మరి ప్రతి ఒక్కరూ 33 వార్డుల్లో చెట్లు నాటాలని పర్యరక్షణ కాపాడాలని బచ్చు రాము పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి వార్డు ప్రజలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# మాదిగలు , అణగారిన వర్గాల కోసం పనిచేసే ఏకైక సంఘం ఎమ్మార్పియిస్.

- ఎమ్మార్పియిస్ జిల్లా అధ్యక్షులు సౌట కాశీం



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 7): మాదిగల అనగారిన వర్గాల కోసం పనిచేసే ఏకైక సంఘం ఎంఆర్పిఎస్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నారు ఎమ్మార్పీఎస్ 36 దినోత్సవ సందర్భంగా ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు మరియు అణగారిన వర్గాల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం ఎమ్మార్పియిస్ అని అన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ అన్న పుట్టినరోజు సందర్భంగా ... కేక్ కట్ చేసుకొని ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ బుక్కపురం మహేష్ మాదిగ మరియు సీనియర్ నాయకులు జిలకర సాంబయ్య, కొంకి విజయ్, ఉల్పర శ్రీరాములు, మల్లయ్య, సిఎచ్.వెంకటయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల రాజగోపాల్, గుద్దటి బాలరాజు, కొండల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుద్దటి ప్రవీణ్ మాదిగ, గాలిగూటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ ఎఫ్ శ్రీకాంత్, రాజు, అనిల్, శంకర్, గణేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెస్తాం




తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా నుండి, ఎన్టీఆర్ భవన్ కు బయలుదేరిన తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటు అధ్యక్షుడు బి రాములు మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య యాదవ్ కొల్లాపూర్ తాలూకా ఇంచార్జ్ సుధాకర్ నాయుడు రెండు తెలుగు రాష్ట్రాలు, నాకు రెండు కళ్ళ లాంటివి, చంద్రబాబు అన్నారు తెలుగుజాతి ఐక్యమత్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు తెలుగు జాతి ఉన్నంతవరకు టిడిపి జెండా , రెపరెపలాడుతుందని పేర్కొన్నారు తెలంగాణలో టిడిపి బలపేతం చేస్తామని ప్రకటించారు ఏపీలో టిడిపి విజయానికి తెలంగాణ టిడిపి శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని తెలిపారు ఎన్నికల గెలుపులో హైదరాబాదులో ఉన్న తెలుగువారు కీలకమని చెప్పారు వారందరికీ ధన్యవాదాలు చెప్పారు తెలంగాణలో కూడా పార్టీని బలోపేతం చేస్తానని చెప్పారు ఈ కార్యక్రమానికి ఆవుల శ్రీనివాసులు కొత్త గొల్ల శంకర్ గంధం కృష్ణయ్య కాగితాల లచ్చన్న అప్పయ్య పల్లి బాలయ్య ఆవుల నాగన్న దేశీ నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఇవాళ ప్రపంచ చాక్లెట్ దినోత్సవం

ప్రపంచ చాక్లెట్ దినోత్సవం చాక్లెట్ ప్రియులందరికీ ప్రత్యేకమైన రోజు. ప్రతి సంవత్సరం.. ఇది జూలై 7 న జరుపుకుంటారు. ఇది శతాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ఆనందాన్ని కలిగించిన రుచికరమైన ట్రీట్ గౌరవార్థం జరుపుకునే వార్షిక కార్యక్రమం. ప్రపంచ చాక్లెట్ దినోత్సవం నాడు, ప్రజలు తమకు ఇష్టమైన చాక్లెట్‌లను తినడం... ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొత్త రకాల చాక్లెట్ల ద్వారా స్వీట్ ట్రీట్‌ను జరుపుకుంటారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జీవన్ రెడ్డి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,07 : కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేతిరెడ్డీ మోహన్ రెడ్డి సతీమణి విజయలక్ష్మి, కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాజారెడ్డిలను ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డీ ఆదివారం కలిసి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జీవనం రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ జనిల్, మంతెన గంగ నర్సయ్య, జక్కుల రాజం, సింగిరెడ్డి రాజారెడ్డి, సింగిరెడ్డి నర్సారెడ్డి. భాస్కర్ రెడ్డీ, అరెల్లీ వెంకటి, శేఖర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నారాయణ రెడ్డి, కుంట హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ ఏం సాధారణ సర్వ సభ్యాసమావేశం లో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి




తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 7: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణం లోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన.టిఆర్ఎస్ ఏం సాధారణ సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న డా.పట్లొల్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్ మరియు వారితో పాటు మధుసూదన్ రావు,రమేష్ రావు, రాజేందర్ రెడ్డి,దశరథ్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సతీష్ శేట్కర్,నాయిం, మహేంధర్, శరత్. ప్రకష్, ప్రభాకర్, సర్దార్, జగదీశ్వర్ రెడ్డి,మారుతి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఫుట్ బల్ పోటీలకు కేడ్ విద్యార్థుల ఎంపిక



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 7: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ రాష్ట్రస్థాయి ఫుట్ బల్ పోటీలకు నారాయణఖేడ్ కు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లా ఫుట్ బల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెదక్ ఇందిరా గాంధీ స్టేడియంలో సబ్ జూనియర్స్ బాలికల ఫుట్ బల్ జట్టునుఎంపిక చేశారు. ఇందులో ఈ తక్షిలా కు చెందిన విద్యార్థులు సారిక. సాయిస్ఫూర్తి. రాగప్రియ.కృష్ణవేణి. ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని పిటి శ్రీనాథ్ తెలిపారు

# కాట్రియాల గ్రామంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆషాడ మాసం ప్రత్యేక పూజలు



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూలై 7: మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా రాజరాజేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆర్యవైశ్య మహాసభ సభ్యులు వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి మాత కన్యకా పరమేశ్వరికి ప్రత్యేక పూజలు నిర్వహించినానంతరం వనభోజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.లోక కళ్యాణార్ధం రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

# బిసి హాస్టల్ మరియు గిరిజన కళాశాల హాస్టల్ తనిఖీ చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 7): నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలోని బీసీ హాస్టల్ మరియు గిరిజన కళాశాల వసతి గృహాన్ని ఆదివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి బలముల ప్రేమ కుమార్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర పిలుపుమేరకు సంక్షేమ హాస్టల్స్ తనిఖీలు చేయడం జరిగిందని,గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వసతి గృహాల పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ హాస్టల్ స్వస్థత గృహాలు తీరు మారుతదని మేము భావిస్తున్నాం అని అన్నారు.ఎందుకంటే ఇప్పుడు రానున్న బడ్జెట్లో విద్యార్థుల మెస్ చార్జీలు పెంచవలసిందిగా అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్, బిఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు.

బిసి వసతి గృహం లో ఉన్న విద్యార్థులకు తక్షణమే సబ్బులు, పేస్టులు, బుక్స్, దుప్పట్లు, పెట్టెలు సకాలంలో విద్యార్థులకు అందించాలి అదేవిధంగా నాణ్యమైన భోజనము విద్యార్థులకు వడ్డించవలసిందిగా డిమాండ్ చేశారు.గిరిజన కళాశాల వసతి గృహం లో ఉన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, ఈ హాస్టల్ ను ప్రైవేట్ బిల్డింగ్లో నడపడం జరుగుతుందని తక్షణమే ప్రభుత్వం చొరవ చూపి గిరిజన కళాశాల వసతి గృహానికి ఓన్ బిల్డింగ్ను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఇక్కడ వాటర్ సమస్యని పరిష్కరించే విధంగా వాడను చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం బహుజన స్టూడెంట్ ఫెటరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శిబి. దాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని ప్రహరీ గోడలు, సొంత బిల్డింగులు, బాత్రూం సమస్య, ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు పెంచాలి ఈ బడ్జెట్ లోనే ప్రవేశపెట్టాలి తక్షణమే ప్రభుత్వం చొరువ తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరుణ్, కళ్యాణ్, ప్రవీణ్, చరణ్ వరుణ్ తేజ్, మరియు బీసీ, గిరిజన సంక్షేమ వసతిగృహం సంబంధించిన విద్యార్థి విద్యార్థులు ఉన్నారు.

# ఎంపికి సన్మానించిన జర్నలిస్టులు



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం జులై 7: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ స్వగృహంలో కంగ్టి మండలం జర్నలిస్టులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు పూలదండలు వేసి శాలువాలు కప్పి సన్మానంతో శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీ జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. నిష్పక్షపాతంగా నిర్భయంగా వార్తలను ప్రపంచానికి తెలియజేసే జర్నలిస్టుల వృత్తి ఎంతో గొప్పదని ఎంపీ కొనియాడారు

# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లను ఆత్మీయ పలకరింపు

- మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జులై 7: ఆత్మీయ పలకరింపు హైదరాబాద్ లోని ఓ ప్రవేటు కార్యక్రమం కు హాజరైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావుతో మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు,ఎమ్మెల్సీ నవీన్ లను తో ముచ్చటిస్తున్న దృశ్యం.

# మహబూబ్నగర్ జిల్లాలో సూపర్ స్పెషాలిటీ పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: మహబూబ్నగర్ జిల్లా న్యూస్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనులను నేడే ఆదివారం పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరుగుతున్న నిర్మాణపు పన్నులను మంత్రి దామోదర రాజనర్సింహ తో కలిసి మహబూబ్నగర్ స్థానిక శాసన సభ్యులు మన్నే%శీ% శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల గురించి అధికారులను మరియు ఆస్పత్రి ఈ ఈ లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చిత్రంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ. మహబూబ్నగర్ స్థానిక శాసనసభ్యులు మన్నే%శీ% శ్రీనివాస్ రెడ్డి. వనపర్తి నియోజకవర్గం స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి.. దేవరకద్ర స్థానిక శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి. జడ్చర్ల స్థానిక శాసనసభ్యులు అనిరుథ్ రెడ్డి. మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి. మహబూబ్నగర్ ఎస్పీ డి. జానకి. మహబూబ్నగర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ కృష్ణ. మహబూబ్నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్. జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ జీవన్. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ రమేష్ తదితరులు ఉన్నారు.

# హత్రాస్ ఘటన.. విషం చల్లి పారిపోయారన్న భోలే బాబా లాయర్

ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాటలో కుట్ర జరిగిందని భోలే బాబా తరుపు న్యాయవాది ఏపీ సింగ్ తెలిపారు. సుమారు 15 మంది వ్యక్తులు విషం చల్లి తొక్కిసలాటను ప్రేరేపించి పారిపోయారని ఆరోపించారు. మరోవైపు బాబాపై కేసు నమోదు కావడంపై న్యాయవాది ఏపీ సింగ్ స్పందించారు. తన క్లయింట్ ఎలాంటి తప్పు చేయలేదని తెలిపారు. అందుకే ముందస్తు బెయిల్ కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని అన్నారు.

## కార్యకర్తలకు అండగా మారుతి కిరణ్ అన్న




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 7: మహమ్మదాబాద్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కాశీనాథ్ సతీమణి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి,వారితోపాటు మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు కురువ కృష్ణ , గండీడ్ మండల మాజీ అధ్యక్షులు ప్రభు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ యువ నాయకుడు రామకృష్ణ. గుల్ల శ్రీనివాస్. వికాస్. రాఘవేందర్. పవన్. శ్రీహరి. భారత్ కుమార్. నవిన్. హరి ప్రసాద్. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### దోమ మండల్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ గోవర్ధన్ రెడ్డి సీనియర్ నాయకుడు సర్వేశ్వర్ రెడ్డి పిలుపుమేరకు సద్వినియోగం చేసుకోవాలి



మీ వికారాబాద్ జిల్లా తెలంగాణ కెరటం జర్నలిస్ట్: ప్రజలకు అత్యవసరమైన రేషన్ కార్డు లో తప్పులు సరి చేయుటకు, కొత్త గా పిల్లల పేర్లు యాడ్ చేయుటకు, పెళ్లి అయిన యువతులు అత్తవారింటి రేషన్ కార్డు లో పేరు యాడ్ చేయుటకు తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరిస్తుంది.. రేషన్ కార్డులో సవరణలు చేయుటకు కుటుంబ యజమాని బ్యాంకు పాస్ పుస్తకము లేదా ఓటర్ కార్డు మరియు కుటుంబ సభ్యుల అందరి ఆధార్ కార్డులు, రేషన్ కార్డు జిరాక్స్ లు తీసుకొని అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రానికి వెళ్లగలరు.

## చెట్టుకు పూరి వేసుకుని యువకుడు ఆత్మహత్య.



తెలంగాణ కెరటం నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 7): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలోని పలిశెట్టిపల్లి గ్రామ సమీపంలో ఫరక్ నగర్ మండలం వెలుజర్ల గ్రామానికి చెందిన దొడ్డి యాదగిరి వయసు (30) ఆదివారం ఉదయం చెట్టుకు ఉరివేసుకుని అనుమానాస్పదంగా మృతి చెందాడు. మృతికి గల కారణాలు తెలియ రాలేదని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అలయన్స్ క్లబ్ జిల్లా - 258 జోన్ చైర్మన్ గా ఎలగందుల అశోక్ నియామకం



తెలంగాణ కెరటం జులై 06 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది : జగిత్యాల జిల్లా దర్మపురి నియ్జెజకవర్గం ధర్మారం మండలం కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సత్య శ్రీ ట్రేడర్స్ అధినేత ఎలగందుల అశోక్ ను వివిధ సేవా సంస్థలలో చురుకుగా పాల్గొని మరి ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను అతనినీ నేరుగా గుర్తిస్తూ ఏకగ్రీవంగా జిల్లా గవర్నర్ సిరిపురం రాజేష్ అలయన్స్ క్లబ్ –258 జోన్ చైర్మన్ గా నియామకం ప్రకటించారు శుక్రవారం జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్, బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత సిరిపురం సత్యనారాయణ అతనిని శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం జిల్లా రీజినల్ చైర్మన్ తాళ్లపెల్లి సురేందర్ గౌడ్ మరియు అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షులు మామిడి శెట్టి శ్రీనివాస్ అశోక్ కు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. అదేవిధంగా జిల్లాలోని పలు క్లబ్ సభ్యులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ జిల్లా జోన్ చైర్మన్ గా నియమించినందుకు చాల సంతోషంగా ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో నూతన క్లబ్బులను ఏర్పాటు చేస్తూ, వాటిని అభివృద్ధిపరిచి పలు సేవా కార్యక్రమాలు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పట్టణ వ్యాపారస్తులు అశోక్ ను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

- మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం
- అమరవీరుల త్యాగం వృధాగానివం
- మాదిగ. అమర వీరులకు జోహార్లు

**తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ:**

హైదరాబాద్ జూలై 7, తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు మోడీ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాదులోని లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. 30 ఏళ్లుగా ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ కోసం మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు పోరాటం చేస్తుంటే కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఎన్నికల ముందు మాదిగల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక మొహం చాటేస్తున్నారని మండిపడ్డారు .30 ఏళ్ల వర్గీకరణ పోరాటంలో తెల్లబండ్ల రవి, నడిమిట్టి దామోదర్, ములుగు మహేష్, దర్శనాల భారతి, సిర్ర నాగేశ్వరరావు, మీరా సాహెబ్, పెద్దడా ప్రకాష్ రావు, ప్రభాకర్ వంటి అమరులు అమరత్వం పొందారని వారి త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ అమల య్యేంతవరకు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు



పరిష్కారం అయ్యేంతవరకు తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం పోరాటం చేస్తుందని అన్నారు

.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు సుంచు లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటేపాగ హుస్సేన్ పానుగంటి సురేందర్, రాష్ట్ర కార్యదర్శులు చుక్క అశోక్, దుబ్బ నాగేష్, పెద్దింటి శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి మహంకాళి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఒగ్గు సోమయ్య, చింత ప్రవీణ్ ,బొల్లె రాజన్న, జయరాజ్, కనుకు రవి ,లక్ష్మణ్, జానీ, సుధాకర్, మహేష్, బిక్షం, నాగయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయాన్ని మరియు గోశాలను సందర్శించిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 7: ఈరోజు పరిగి నియోజకవర్గ కులకచర్ల మండలం ఘనపూర్ గ్రామంలో నూతనంగా నిర్వహిస్తున్న శివాలయము మరియు గోశాల ను ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సందర్శించిన మారుతి కిరణ్ బూనేటి వారు మాట్లాడుతూ గణపురం శివాలయం ఒక ఆధ్యాత్మిక క్షేత్రంగా మారి రాబోవు తారాలకు ఒక దిక్సూచిగా ఈ యొక్క క్షేత్రం వెలుగొందాలని,భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే సంస్కృతి సాంప్రదాయాలు క్షేత్రాలే యని రేపటి భవిష్యత్తు ఆధ్యాత్మికం తోనే ముడిపడి ఉందని హిందువులు ప్రతి ఒక్కరు కూడా గుడి యొక్క ప్రాధాన్యత ను పిల్లలకు తెలియజేయాలని గుడులను గోపురాలను ఎప్పటికీ భవిష్యత్ తరం మరవకుండా ఉండాలని, మనమే చూసుకోవాలని సూచిస్తూ ఆలయ నిర్మాణానికి, గోశాలకు తన వంతుగా సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి అని



తెలియజేశార

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య, రాఘవేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, దోమ మండలం ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు నరసింహులు, బిజెపి యువ నాయకులు నరసింహులు, జైశ్రీరామ్, హరి

# ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలోప్రభుత్వం విఫలం

- రైతులకు అందని రైతు భరోసా పథకం
- రైతులకు అందని సంక్షేమ పథకాలు
- రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీ గారి పరశరాములు



తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి: జూలై 7: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రజలకు ఆరు గ్యారెంటలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని రాయపోల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీగారి పరశరాములు విమర్శించారు. ఆదివారంఆయన. మాట్లాడుతూ.ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కాంగ్రెస్ పార్టీ ఆచరణ నుంచి వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిందని. అయినప్పటికీ ప్రజలు సమస్యలపరిష్కారానికి నోచుకోలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్ గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆయన విమర్శించారు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అని కొంతమందికి ఇచ్చి కొంతమందికి ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు 500 రూపాయలకు గ్యాస్ ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎవరికి కూడా ఇవ్వక పోవడం చాలా బాధాకరమన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు గత ప్రభుత్వ హయంలో ఉన్న పథకాలన్నీ కొనసాగించాల్సింది పోయి. అట్టి పథకాలకు కోత కోయడం విడ్డురంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులు అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎంతో ఉందన్నారు. తమకు ఉద్యోగాలు కల్పించాలని ఆందోళన చేస్తున్న వారిపై ప్రభుత్వం అన్చివేసే ధోరణి చేయడం తగదన్నారు. రైతుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని. ఇందులో భాగంగానే పంట పెట్టుబడి సాయం కేంద్ర ప్రభుత్వం అందించినప్పటికీ. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వివరించడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పదవులు పిచ్చి పుచ్చుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగే హక్కు లేదని అన్నారు. ఎటువంటి కోసం ప్రతి సంవత్సరం ఇస్తున్న రైతుబంధు మార్చి రైతు భరోసా పేరుతో 7500 ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి ఇవ్వకపోవడం బాధాకరం రైతులు విత్తనాల కోసం వడ్డీ వ్యాపారుల ను ఆశ్రయించి వడ్డీ వ్యాపారుల వద్ద పడిగాపులు కాశి రైతులు అధిక వడ్డీకి పైసలు తీసుకొని వ్యవసాయాన్ని చేసుకుంటున్నారు రైతు భరోసా ఇప్పటికైనా రైతులకు అందించాలని అన్నారు రైతులకు రైతు భరోసా ఇప్పటివరకు అందించలేదని ఆయన విమర్శించారు 200 యూనిట్ల పథకానికి కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పథకం వర్తింపజేయాలని. కేవలం కొంతమందికి ఆ పథకం వర్తిస్తుందని మిగతా పేద ప్రజలు ఆగమవుతున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రైతులకు సాగునీరు అందించే విధంగా అసంపూర్తిగా ఉన్న కాల్వల నిర్మాణ పనులను పూర్తి చేసి రహితంగానికి సాగునీరు అందించాలని రాయపోల్ మండల బి.ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గౌరీ గారి పరశరాములు డిమాండ్ చేశారు.

# కోనో కార్బస్ చెట్లను తొలగించండి.

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 7): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో ప్రధాన రహదారుల కు ఇరువైపుల గత ప్రభుత్వం హరితహారం పేరుతో కోనో కార్బస్ చెట్లను నాటారు. ప్రస్తుతం అవి ఏపుగా పెరిగి పచ్చదనం రూపు దిద్దుకుంటున్నప్పటికీ. వాటి వల్ల మానవులు శ్వాస కోస వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆ వ్యాధి ప్రాణాంతకమైనదని ప్రచారం జరుగుతుండడంతో నియోజకవర్గ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కోస కార్బన్ చెట్లను తొలగించాలని నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ దండోరా 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తిలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆద్వర్యంలో మాదిగ దండోరా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి నేటికీ 30 సంవత్సరాలు పూర్తయినందున ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 60 సంవత్సరాల జన్మదిన వేడుకలను చేబర్తి లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెస్ ఎఫ్ మాజీ అధ్యక్షులు జాలని బలరాం మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం 18 మంది యువకులతో ప్రకాశం జిల్లా ఈదుమూడి లో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ దండోరా అంచలంచలుగా ఎదిగి దేశములో లక్షలాది మంది నాయకులతో ఎదిగి సుదీర్ఘ సామాజిక ఉద్యమంగా కొనసాగుతున్నదని, ఒకవైపు ఎస్సీ రిజర్వేషన్లను సమానంగా పంపిణీ జరగాలని బలంగా పోరాటం చేస్తూనే మరోవైపు బాధ్యతగల సామాజిక సంఘముగా సమాజంలో నిరాదరణకు గురవుతున్న వర్గాల పట్ల ఆరోగ్యశ్రీ పథకంతో పాటు,వృద్ధులు వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు సమాజంలో పీడించబడుతున్నటువంటి వర్గాల కోసం అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్నదని, ఏ కులం పేరు చెప్పుకుంటే సిగ్గుపడి, బాధపడి, భయపడి, అవమానానికి లోనైనవారో అదే కులం పేరు చెప్పుకొని ఈరోజు సగర్వంగా నేను మాదిగ అని చెప్పుకోవడానికి మాదిగ దండోరా యావత్తు మాదిగ సమాజానికి కాకుండా అన్ని వర్గాలకు చైతన్యం చేసి ఈరోజు అన్ని కులాలు ఉద్భవించిన అంటే అది దండోరా వచ్చిన తర్వాతనే అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తా ఉన్నామని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జాతిని చైతన్యం చేస్తూ హక్కుల సాధనకైనా,అభివృద్ధికైనా ప్రగతి పథంలో నడిపేందుకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు పోతామని ఈ సందర్భంగా తెలియజేస్తూ,ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాలతో పాటు,మంద కృష్ణ మాదిగ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ కేక్ కట్ చేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు జాలని బలరాం మాదిగ పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బొమ్మని మహేష్ మాదిగ,నాయకులు ఎల్కంటి కుమార్,చాట్లపల్లి శ్రీరామ్, చాట్లపల్లి యాదగిరి,బొమ్మని బాలకృష్ణ, ప్రభాకర్, రాజశేఖర్, అనిల్, ప్రదీప్,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### దత్తాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మరియు దత్తాయిపల్లి పెద్ద తాండ మాజీ సర్పంచ్ కుమారుడు లిజిల్లెల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో చేరికలు.



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: దత్తాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ దేవేందర్ నాయుడు మరియు దత్తాయిపల్లి పెద్ద తాండ మాజీ సర్పంచ్ కుమారుడు రాజు నాయక్. టిఆర్ఎస్. పార్టీ నుండి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఏక కాలంలో రైతులకు రుణమాఫీ వంటి పనులను చూసి చిన్నారెడ్డి మార్గదర్శకంలో నడవాలని కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది అని తెలియచేశారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుంటున్నాము అని తెలియచేశారు.

### ఆషాఢ బోనాల సందర్శించినా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొనడం జరిగింది



తెలంగాణ కెరటంవికారాబాద్ జిల్లా ప్రతినిధి 7: నేడు ఆషాడ మాసం ప్రారంభంతో గోల్కొండలో జరిగిన శ్రీశ్రీశ్రీ జగదాంబ మహంకాళి బోనాల ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పట్టువస్త్రాలు సమర్పించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి వికారాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు గౌ. శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు పలువురు మంత్రులుపాల్గొన్నారు.

# ఉన్నతమైన ఉద్యోగాలు సాధించి దుబ్బాకకు మంచి పేరు తీసుకురావాలి

**- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**





దుబ్బాక:జూలై07,(తెలంగాణ కెరటం): ఉన్నత ఉద్యోగాలు సంపాదించి దుబ్బాక నియోజకవర్గం కి మంచి పేరు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున సిఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని త్రిబుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థులను చెరుకు శ్రీనివాస్ రెడ్డి అభినందించి వారిని శాలువతో సత్కరించారు.స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నిర్మాణం జరిగిన మోడల్ స్కూల్ లలో ఇంతమంది విద్యార్థులు త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు.అనేక నోటిఫికేషన్లు జారీ చేసిందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యాలయాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు.ప్రతిపక్షాలు ప్రభుత్వం పైనపసలేని ఆరోపణలు చేయడం మానుకోవాలని శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్),పిఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్,నాయకులు తునికి సురేష్,ఆకుల దేవేందర్, మల్లుగారి చంద్రారెడ్డి,దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉషయ్య గారి రాజిరెడ్డి, మున్సిపల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి దుబ్బాక మున్సిపాలిటీ.ఉపాధ్యక్షుడు కడవెరుగు గోపి,ఆర్గనైజింగ్ సెక్రటరీ బాసమధు, పరశు రాములు,ఐరేని సాయి తేజ గౌడ్ అనంతుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జిల్లాలో 30 మంది బాలకార్మికులను రెస్క్యూ చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి ( జులై07): వికారాబాద్: జులై 1 నుండి మొదలైన ఆపరేషన్ ముస్కాన్ -10 కార్యక్రమం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 30 మంది బాలకార్మికులను రెస్క్యూ చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ వివరాలు వెల్లడిస్తూ తప్పిపోయిన పిల్లలతో పాటుగా బాలకార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులు మరియు అక్రమ రవాణా కు గురి అవుతున్న చిన్నారులను గుర్తించి వారిని రక్షించి పునరావాసం కల్పించడమే ఆపరేషన్ ముస్కాన్-10 ముఖ్య లక్ష్యం. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ జులై 1 రోజు మొదలయి 31 జులై వరకు కొనసాగుతుంది. జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ వారీగా లేబర్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్, (ఎన్ జి ఓ ఎస్) మరియు పోలీస్ అధికారులతో కలపి 3 టీంలు ఏర్పాటు చేయడం జరిగింది. సంతోషంగా చదువుకుంటూ ఆటపాటలతో సాగాల్సిన చిన్నారుల బాల్యాన్ని చిదిమేస్తున్న బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నాశనం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు కలసి పని చేయాలనీ, జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే డైల్ 100 కి గాని, పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670056 నెంబర్ కు గాని సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రజల సొమ్మును పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు దోచిపెడుతున్నాయి.

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు.**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 7): ప్రజల సొమ్మును పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు దోచిపెడుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని బాబు జగజీవన్ రావ్ భవనంలో రెండవ రోజు కుల వివక్ష పోరాట సంఘం జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 10.ఏళ్లలో15.లక్షల కోట్లు మాఫీ చేసిన బిజెపి ప్రభుత్వం. ప్రజల సొమ్మును పెట్టుబడిదారులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని, ముఖేష్ అంబానీ గౌతమ్ అంబానీ ఇతర పెట్టుబడిదారులకు 10 ఏళ్లలో 15 లక్షల కోట్లు మొండిబకాయల కింద మాఫీ చేయడం జరిగిందన్నారు పట్టణంలోని బాబు జగ్జీవన్ రావు భవనంలో రెండవ రోజు ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతుల్లో భాగంగా సామాన్య ప్రజలు నుంచి ప్రభుత్వాలు పెట్టుబడుదారులు ఏ విధంగా దోపిడీ చేస్తున్నారు.అనే అంశంపై ఆయన బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జియో నెట్వర్క్, ఎయిర్టెల్ నెట్వర్క్, ఇలా అనేక ప్రైవేట్ నెట్వర్క్ కంపెనీలు సామాన్య ప్రజల నుండి వేల కోట్లు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. జియో కంపెనీ రీఛార్జి ఫీజులు పెంచారని, దీని ద్వారా ఒక్క మే నెల ఆదాయం 7500 కోట్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. జియో నెట్ వర్క్ మార్కెట్లోకి తీసుకురావడానికి అంబానీ 1170 కోట్లు బ్యాంకుల ద్వారా అప్పులు తీసుకున్నారు. 15 ఏళ్లు అవుతున్న నేటికీ బకాయలు చెల్లించడం లేదన్నారు. అంబానికి 3 లక్షల కోట్లు, గౌతం అంబానికి 5 లక్షల కోట్లు, మరో ఇతరులకు మొత్తం 10.ఏళ్లలో 15. లక్షల కోట్లు మొండిబకాయలు చూపిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు మాఫీ చేసిందని గుర్తు చేశారు. సహజ వనరుల సైతం కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందన్నారు. సహజ వనరుగా భూమిలో లభించే బొగ్గు ప్రైవేట్ కంపెనీలకు అప్పగించారు. ప్రభుత్వం సేకరించినప్పుడు టన్ను విలువ 4 వేల రపాయలు ఉంటే ఈరోజు ప్రైవేట్ కంపెనీకి అప్పగించిన తర్వాత టన్ను విలువ 30 వేలకు విక్రయిస్తున్నారని అన్నారు. పేదలకు ఇండ్ల స్థలం ఇవ్వడానికి పాలకులకు, ప్రభుత్వాలకు ఇష్టం ఉండదు. కానీ మందుల కంపెనీలకు వేల ఎకరాలు ధారా దత్తం చేయడానికి ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సామాన్య ప్రజలను సొమ్మును బడా కార్పొరేట్ కంపెనీలు దోచుకుంటున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు..

దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ప్రతి ఒక్కరు చైతన్యవంతమై దోపిడీ దారి నుంచి బయటపడే మార్గాలు ప్రయత్నాలు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కాశన్న, కార్యదర్శి పరశురాములు, ఉపాధ్యక్షులు గుండె మల్లేష్, రైతు సంఘం జిల్లా నాయకులు దేశనాయక్, సిఐటియు నాయకులు ఎస్ మల్లేష్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, ఆంజనేయులు, హనుమంతు, రాజు నిర్మల , రజిత తదితరులు ఉన్నారు.

# కమ్యూనిటీ హాలు మరియు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన జుక్కల్ ఎమ్మెల్యే: తోట లక్ష్మీ కాంతారావు





తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 7: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని బిచుకుంద మండలం కందర్ పల్లి గ్రామంలో సిద్దేశ్వర మందిరం వద్ద నూతన కమిటీ హాల్ నిర్మాణంకు మరియు సిసి రోడ్లు పనులకు ఆదివారం నాడు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని దృఢ సంకల్పంతో సిసి రోడ్ల నిర్మాణం కోసం సిడిఎఫ్ నుండి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అని ఆయన అన్నారు. అంతకుముందు సిద్దేశ్వర గుడిలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పిట్లంలో ఘనంగా జరిగిన చాక్లెట్ డే దినోత్సవం



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 7: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో ఆదివారం నాడు చాక్లెట్ డే దినోత్సవం బాల బాలికలు ఘనంగా నిర్వహించారు. చాక్లెట్ డే పురస్కరించుకొని మండల కేంద్రంనికి చెందిన యువ నాయకులు అఫ్రోజ్ బాల బాలికలకు చాక్లెట్లను పంచి చాక్లెట్ డే గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,07 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో 1973-75 ఇంటర్మీడియట్ బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ కలయిక అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. అప్పటి పూర్వపు విద్యార్థులు ప్రస్తుతం వివిధ ఉద్యోగాలు చేసి రిటైర్డ్ అయిన వారు ఒకచోట కు చేరుకొని ఆత్మీయంగా కలుసుకున్నారు. 50 సంవత్సరాల క్రితం ఇంటర్మీడియట్ చదువుకున్న అప్పటి విద్యార్థులు, ప్రస్తుత సీనియర్ సిటిజన్స్ గా మారారు. అయినా వారు ఒకరికొకరు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సరదాగా గడిపారు. విద్యార్థి దశలో చేసిన చిలిపి పనులు గుర్తుకు తెచ్చుకుంటూ ఆనందంగా గడిపారు. మృతి చెందిన పలువురికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి నారాయణరెడ్డి, బర్ల సాయన్న, ఉయ్యాల నరసయ్య, శ్యాముల్ నాయక్, పుప్పాల ప్రభాకర్, వనతడుపుల మురళి, విశ్వనాథం, అశోక్, మేడి కిషన్, కృష్ణమూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ డి శ్రీనివాస్ కు ఘన నివాళు లర్పించిన బండారు దత్తాత్రేయ బండ ప్రకాష్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 7: మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రివర్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, శ్రీనివాస్ దశ దిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన అనంతరం 18వ హర్యానా రాష్ట్ర గవర్నర్ శ్రీ బండారు దత్తత్రేయ గారితో కలసి సహపంక్తి భోజనం చేసిన శాసన మండలి డిప్యూటీ ఛైర్మెన్ గౌ :డా :బండా ప్రకాష్ ముదిరాజ్

# నిన్న నిమ్స్ హాస్పిటల్ లో చల్లూరు గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ అభ్యర్థి మైనార్టీ నాయకుడు షకీల్ భాయ్ మృతిచెందాడని తెలుసుకున్న ఈటల రాజన్న వారి కుటుంబానికి భరోసా





హుజరాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి జులై 7: హుజూరాబాద్ నియోజకవర్గం వీనవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన అబ్దుల్ షకీల్ నిన్న ఉదయం నిమ్స్ హాస్పిటల్లో మరణించగా.. నిమ్స్ కి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.వెంట నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ బృందం కూడా పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లి బోనం ఎత్తిన జువ్వాడి నర్సింగరావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,07 : కోరుట్ల పట్టణంలో పెద్దమ్మ తల్లి బోనాల పండగ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదివారం పెద్దమ్మ తల్లి బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దయవల్ల ఈ ప్రాంత ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులు అందరికి పంటల అధిక దిగుబడి రావాలని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, మ్యాకల నర్సయ్య, కోఆప్షన్ మెంబర్ రెంజర్ల కళ్యాణి, ఏంబేరి సత్యనారాయణ, దండవేని వెంకట్, తుపాకుల బాజన్న, పాతర్ల సత్యం, నేమూరి భూమయ్య, ఈరవత్రిని దశరథం, చింత రూప లత, అశోక్ ఎడ్ల నవీన్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, పెద్దమ్మతల్లి దేవాలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం మండలంలో భారీ వర్షం సంతోషం వ్యక్తపరిచిన రైతులు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జులై 7: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలో ఆదివారం నాడు భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కురవడంతో రైతులు వేసిన పంటలు ఉపశమనం పొందినట్లు రైతులు పేర్కొన్నారు. భారీ వర్షం కురువడంతో ఆరుతడి పంటలకు చాలా లాభం అని రైతులు తెలిపారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు కావస్తున్న ఆరుతడి పంటలు ఎండిపోయే దశకు వచ్చాయని వర్షం వలన ఎంతో లాభం చేకూరిందని వారు తెలిపారు.

# షకీల్ బాయ్ మృత్తితో చల్లూరు గ్రామము విషాద ఛాయలు అలుముకున్నాయి



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి జులై 7: నియోజకవర్గం : వీణవంక మండలం, చల్లూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ షకీల్ బాయ్ అనారోగ్యంతో మృతి చెందగా ఈ రోజు వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆయన వెంట మరియు బి ఆర్ ఎస్ కార్యకర్తలు మరియు చల్లూరు మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 6000 పోస్టుల భర్తీకి ఏర్పాట్లు,త్వరలో ప్రిలిమ్స్ తుది కీ

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పనున్నదా? కొత్త నోటిఫికేషన్లకు ఆగస్టులో ముహూర్తం ఖరారు కానున్నదా? అంటే ఔననే సమాధానం వస్తున్నది. ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఇప్పటికే కొన్ని పరీక్షలు పూర్తయి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పూర్తయ్యింది. ప్రిలిమ్స్‌కు ప్రాథమిక కీ కూడా విడుదల చేసిన సర్వీస్ కమిషన్, తుది కీతో పాటు వారం లోగా మెయిన్స్‌కు అర్హత సాధించిన ఫలితాలు వెల్లడించనున్నట్టు సమాచారం. డీఎస్సీ పరీక్షల షెడ్యూల్ ఇప్పటికే ప్రకటించింది. గ్రూప్ 2 పరీక్షను ఆగస్టులో నిర్వహించనున్నది. ప్రశ్నపత్రాల లీకేజీతో రద్దైన డీఈవో లాంటి పరీక్షలు జరుగుతున్నాయి. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పరీక్షలు పూర్తయ్యాయి

# ఇటీవల మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి జులై 7: మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోరామానందా చటర్జీ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బర్ల రాజు, డాకూర్ గ్రామానికి చెందిన భాగ్య రావు మరణం తీరని లోటని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు కొనియాడారు టీ వై జె ఎఫ్ యూనియన్ తరపున ఉన్న అన్ని జిల్లాల జర్నలిస్టులు ఇటీవల మరణించిన భాగ్య రావు, బర్ల రాజు, కుటుంబానికి మీకు తోచినంత ఆర్థిక సాయం చేయాలని కోరుతూ జర్నలిస్టు బర్ల రాజు 4 తారీఖున ఏడుపాయల అమ్మవారి దర్శనానికి వెళ్లి డ్యామ్ లో స్నానం చేస్తూ ఊపిరాడక మృతి చెందాడు అలాగే భాగ్య రావు, కూడా అతి చిన్న వయసులో హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోవడం జరిగింది ఈ రెండు కుటుంబాలకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనియన్లు ఏకమై ఎవరికి తోచినంత వారు సహాయం చేసి ఈ బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా కౌడిపల్లి ప్రెస్ క్లబ్ తరపున తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు, మధు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 30,వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- త్వరలోనే ఎస్సీ వర్గీకరణ సాధన దిశగా ఎమ్మార్పీఎస్**
**- ఎమ్మార్పీఎస్, ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,07 : కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్, అరుంధతి, మాదిగ సంఘ భవన్ లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఘనంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించి నేటికి 30, సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా "ఎమ్మార్పీఎస్" జెండాను ఎమ్మార్పీఎస్, ఎంజెఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ ఆదివారం ఎగరవేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్టుపెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ 30, సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో సబ్బండ వర్గాలకు ఎక్కడ ఏ అన్యాయం జరిగిన ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడిన సంస్థ ఎమ్మార్పీఎస్ అని అన్నారు. తెలుగు నేల మీద ఎన్నో కుల సంఘాలకు ఆదర్శవంతంగా నిలిచిన ఏకైక సంస్థ "మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి" అని ప్రతిపక్షాలు చేయలేని పోరాటాలను ఎమ్మార్పీఎస్ చేసిందని గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ అనేక సామాజిక, ఉద్యమాలు చేస్తూ అలుపెరగని పోరాటాలు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, నిర్వహించామని, లాఠీ దెబ్బలు తిన్నామని గుర్తు చేశారు. మానవతా ఉద్యమాలతో తెలుగు నేలను పున పాలకుల కుట్రలను చేదిస్తు, ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను భరిస్తూ, స్వార్థపరుల కల్పించే అడ్డంకులను ఎదుర్కొంటూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30, సంవత్సరాలుగా సజీవంగా నిలబడిందంటే మంద కృష్ణ మాదిగ సమర్థవంతమైన నాయకత్వమే కారణమని అన్నారు. 75 సంవత్సరాలుగా స్వతంత్ర్య భారతదేశంలో సుదీర్ఘంగా నడుస్తున్న అతి పెద్ద ఏకైక సామాజిక ఉద్యమం "ఎమ్మార్పీఎస్" మాత్రమేనని, ఇన్ని సంవత్సరాల పోరాటంలో మాదిగ జాతికి ఆత్మగౌరవం, అస్థిత్వం, గుర్తింపుతో పాటు మొదటి దశలో "ఎస్సీ వర్గీకరణ" సాధించడంతో తద్వారా 25, వేల ఉద్యోగాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. అలాగే మానవతా దృక్పథంతో "గుండె జబ్బుల" చిన్నారుల కోసం, వికలాంగులు వృద్ధులు వితంతువుల కోసం, తెలంగాణ అమరవీరుల కోసం, హత్యలకు, అత్యాచారాలకు, గురైన "మహిళల" కోసం ఇలా ఎన్నో పోరాటాలు చేసి వారి సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మాదిగ సంఘ నాయకులు శనిగారపు రాజేష్, చిట్యాల ప్రభాకర్, శనిగారపు మహేష్, తెడ్డు విజయ్ కుమార్, బలవంతుల గంగరాజ్యం, రామిండ్ల రాంబాబు, అంజయ్య, పృథ్వీ, శనిగారపు వినోద్, జాగర్ల నరేష్, మంద మహేష్, శనిగారపు రాజ్యం, జాగర్ల రాజిరెడ్డి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక జడ్పీజిహెచ్ఎస్ 1990-91తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్తినిల ఆత్మీయ సమ్మేళనం...



దుబ్బాక:జూలై07,(తెలంగాణ కెరటం): సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 1990-91,10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థినిల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని 90-91 ఎస్సెస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థిని లు కలిసి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ గురువులు రాజిరెడ్డి, మల్లేశం, భాస్కర్ రెడ్డి, జగన్నతం, ప్రేమలత లు హాజరయ్యారు. గురువులను ఆహ్వానించి జ్ఞాపికగా మెమెంటో లను అందించి వారికి శాలువలతో సన్మానించి పూర్వ విద్యార్తినిలు అందరూ గురువులకు పాదాభివందనలు చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాలలో చదువుతున్నప్పటి రోజులల్లోని జ్ఞాపకాలను గుర్తుకొస్తున్నాయని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 35 ఏళ్ల క్రితం 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున దుబ్బాక పట్టణంలోని ఆర్య వైశ్య భవన్ లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నామని వేర్వేరు ప్రాంతాలు,వేరు వేరు రంగాల్లో స్థిరపడిన వారంతా ఓచోట చేరి ఆనందంగా గడిపామని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో 1990-91, 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్తినిలు పాల్గొన్నారు.

# టెక్ మహీంద్రా మాస్టర్ ట్రైనర్ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందుకున్న ఉపాధ్యాయులు

తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 7 :టెక్ మహీంద్రా మరియు సైన్స్ అకాడెమీ హైదరాబాద్ వారు సంయుక్తంగా నిర్వహించిన మాస్టర్ ట్రైనర్ ఇన్ సైన్స్ ఎడ్యుకేషన్ గ్రాడ్యుయేషన్ సెరిమొనీ హైదరాబాద్ లోని సాలార్ జంగ్ మ్యూజియం లో జరిగింది.

ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చల్లా ముద్దుకృష్ణ మరియు ఏర్గట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు గాండ్ల రాజశేఖర్ గ్రాడ్యుయేషన్ సెరిఫికేట్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ అహ్మద్ ఖలీల్ చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ మాస్టర్ ట్రైనర్ ఇన్ సైన్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం 2022-24 మధ్య రెండు సంవత్సరాల కాలం డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్ వారి అనుమతితో నిర్వహించారు. ఈ కోర్సు లో సైన్స్ ఎడ్యుకేషన్ బోధనలో కొత్త పద్ధతులు కమ్యూనికేషన్ స్కిల్స్, ఎక్సపెరిమెంటల్ లేర్నింగ్ , విద్యార్థి సమగ్ర మూల్యాంకనం చేసే విధానం , విద్యార్థి కేంద్రీకృత విద్యలో మెలుకువలు అభ్యర్థులకు వివరించామని ప్రాజెక్ట్ హెడ్ స్రవంతి తెలిపారు.



ఈ కోర్సు లో సర్టిఫికెట్ అందుకున్న టీచర్ రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో టీచర్స్ కి ఉత్తమ శిక్షణ అందించే నైపుణ్యాలు కలిగి ఉంటారని కూడా స్రవంతి తెలిపారు. ఈ శిక్షణ కోర్సు లో మొత్తం తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 10 మంది ఫిజికల్ సైన్స్ , 18 మంది జీవశాస్త్ర టీచర్స్ ఉన్నారని, ఈ సర్టిఫికెట్ అందుకోవటం చాలా సంతోషం గా ఉందని ముద్దుకృష్ణ మరియు రాజశేఖర్ వివరించారు.

# భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు శ్రీ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 7: భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ప్రతి కార్యకర్త అమ్మ పేరు తో ఒక మొక్క నాటలని చెప్పడం తో గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో కార్యకర్తలు తో కలసి మొక్కలు నాటారు, అలాగే ప్రతి కార్యకర్త కూడా మొక్కలు నాటలని చెప్పారు, జక్ల పల్లి, కప్లపూర్ గ్రామంలో కార్యకర్తలు తో సమావేశం అయ్యారు కార్యకర్తలు అండగా ఉంటానని ఎవరు అధైర్య పడద్దనిచెప్పారు ప్రతి గ్రామంలో కార్యకర్తలు స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మోహన్ గౌడ్, మోర్చా మండల అధ్యక్షుడు నర్సయ్య, బుచ్చి రెడ్డి,బోయిని కృష్ణ ,శక్తీ కేంద్రం ఇంచార్జి రఘు, కేశవులు, పాండు, బాలయ్య,శేఖర్, గాజుల చెనయ్య, వెన్నచేడ్ శక్తీ కేంద్రం ఇంచార్జి గొడుగు రాములు, హరీష్ గౌడ్,జక్లపల్లి బూత్ అధ్యక్షుడు తిరుపతి, కాప్లపూర్ బూత్ అధ్యక్షుడు కృష్ణయ్య, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రావి ఆకుపై ఎమ్మెల్యే ముఖచిత్రం

**- జన్మదినోత్సవం సందర్భంగా కానుక**



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 7: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు జన్మదినోత్సవం పురస్కరించుకొని శనివారం నాడు అతని అభిమాని గుండు శివ రావి ఆకుపై ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఫోటోను చిత్రీకరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గుండు శివ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పై ఉన్న అభిమానంతో రావి ఆకుపై ఎమ్మెల్యే ఫోటో చిత్రీకరించి జన్మదిన సందర్భంగా ఆయనకు కానుకగా ఇచ్చానని తెలంగాణ కెరీటం ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు.

# ఆత్మహత్య చేసుకున్న అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కు న్యాయం జరగాలి

**- దోషులను శిక్షించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాం**
**- అంబేద్కర్ చైతన్య యువజన సంఘం హెచ్చరిక**



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 7: దళిత ఉద్యోగులపై ఇంకెన్నాళ్లు ఈ అరాచకాలు తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వ రావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీనివాస్ జూన్ 30న మహబూబాబాద్ లో ఆయన పురుగుల మందు తాగి ఆత్మహత్యత్నం చేసుకోగా యశోద ఆసుపత్రిలో రాత్రి 12:30 కు మృతి చెందడం జరిగింది.

ఈ మృతికి కారకులైన అగ్రకుల అహంకారి సిఐ జితేందర్ రెడ్డి కానిస్టేబుల్స్ సన్యాసినాయుడు సుభాని శేఖర్ శివనాగరాజ్ కారణమని తన భార్య ఫిర్యాదు మేరకు ఎస్సి,ఎస్టి కేసు నమోదు చేసిన డిపార్ట్మెంట్ వాళ్ళు వీళ్ళపై కఠిన చర్య తీసుకుని వీరిని విధులనుంచి తొలగించాలని తొలగించని ఎడల రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ అంబేద్కర్ చైతన్య యూవజన సంఘం అధ్యక్షుడు ముద్దం సృజన్ వారి కార్యవర్గం మాట్లాడుతూ ఎస్సై మృతికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితుడి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్రేషియా ఎస్సై భార్యకు గ్రూప్ 2 ప్రభుత్వం ఉద్యోగం, ఐదు ఎకరాల భూమితో పాటు రాజీవ్ గృహం ప్రకటించి అందించాలని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాలు



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 07 : ఆషాడ మాసం ఆరంభమైన నేపథ్యంలో బెజ్జంకి మండల కేంద్రంలోని పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున పోచమ్మ, ఎల్లమ్మ గ్రామ దేవతలకు బోనాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళలు ఇంటికో బోనమెత్తుకొని డప్పు చప్పుళ్లతో, శివ సత్తుల పూనకాలతో, బైండ్ల వారి ఆట, పాటలతో ఆలయ ఆవరణకు చేరుకొని దేవతలకు నైవేద్యం సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో, బంధు మిత్రులతో కలిసి వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మ వార్లను వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో బెజ్జంకి మాజీ సర్పంచ్ లు ద్యావనపల్లి మంజుల-శ్రీనివాస్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బూట్ల సూర్యప్రకాష్, వడ్డేపల్లి మల్లేశం , చేరాల రవీందర్, బూట్ల శ్రీపతి, వెల్ది సత్య నారాయణ, కొండ మల్లేశం, చౌటపల్లి లక్ష్మణ్, కోట హనుమండ్లు, కాశీ, రాజు, కొండ ప్రసాద్, బొల్లి సత్తయ్య పద్మశాలి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత మెగా రెడ్డి

**- కాంగ్రెస్ పార్టీ నాయకుడు నందిమల్ల చంద్రమౌళి**

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: టిఆర్ఎస్ పార్టీ నాయకులు మీరు కూడా పార్టీ మారడం గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంటుంది. గతంలో గెలిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినప్పుడు మీ మాజీ మంత్రి కి ఈ నేతి సుద్దులు గుర్తుకు రాలేదా. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినప్పుడు మీ మాజీ ఎమ్మెల్యే కి రాజ్యాంగం రాజ్యాంగం లోని విలువలు గుర్తుకు రాలేదా మీరు చేస్తే నీతి వేరొకరి చేస్తే అవినీతినా బిఅదేవిధంగా మాజీ మంత్రి అవినీతి గురించి మీరు మాట్లాడుతున్నారు మీ మాజీమంత్రిఏ విధమైన నీతి నిజాయితీపరు డో వనపర్తి నియోజకవర్గ ప్రజలకే కాదు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ కూడా తెలుసు. ఎంత నిజాయితీపరుడు అంటే తెలంగాణ రాష్ట్రంలో కవితక్క తర్వాత మీ నాయకుడే అంత పెద్ద నిజాయితీపరుడు మా ఎమ్మెల్యే మేఘారెడ్డి మొన్ననే క్లియర్ గా ప్రెస్ మీట్లో చెప్పారు. వనపర్తి నియోజకవర్గం టిఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకులు మా మాజీ మంత్రి ని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు అని తహతహలాడుతున్నారు అని మీ కోరిక తప్పకుండాఎమ్మెల్యే మేఘారెడ్డి తీరుస్తా అని నిన్ననే ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పష్టం చేశారు తీహార్ జైల్లో ఉన్న కవితక్క దగ్గరికి త్వరలోనే పంపిస్తాము అని నిన్న ప్రెస్మీట్లో ఎమ్మెల్యే చాలా క్లియర్ గా ఎలాంటి మొహమాటం లేకుండా చెప్పారు అయినా మీరు తొందరపడితే ఎలా వనపర్తి జిల్లా హెడ్ క్వార్టర్ లో కోర్టు పక్కన ఉన్న దేవుడి మాన్యాన్ని అడుగు ఎవరు కబ్జా చేశారు దేవుడికే సెటగోపం ఎవరు పెట్టారు

# అభివృద్ధికి మారుపేరు మన ఎమ్మెల్యే మెగా రెడ్డి వారు ఎమ్మెల్యేగా ఎన్నికై స్వల్ప కాలమే అయ్యింది అయినా ఎంతో అభివృద్ధి చేశారు



వనపర్తి నియోజకవర్గానికి ఎడ్యుకేషన్ హబ్బు తీసుకువచ్చారు ముఖ్యమంత్రి వనపర్తి పట్టణంలో చదువుకున్నారులి కాబట్టి వారికి వనపర్తి మీద ఉన్న ప్రేమతో వనపర్తి నియోజకవర్గాన్ని కొడంగల్ కంటే రెట్టింపు అభివృద్ధి చేపిస్తానని మన ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది మా ఎమ్మెల్యే మెగా రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి ని వ్యక్తిగతంగా ఎప్పుడూ టార్గెట్ చేసి మాట్లాడలేదు వారికి వనపర్తి నియోజకవర్గం ప్రజలే గత ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెట్టారు కాబట్టి మీ టిఆర్ఎస్ పార్టీ నాయకుల వ్యాఖ్యలను వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది

# బుయ్యని శ్రీనివాసరెడ్డి తో నీలం మధు భేటీ!

**- ముదిరాజులు , బీసీలని అన్ని రంగాల్లో గుర్తించాలి**
**- నీలం మధు**



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి7: పటాన్ చెరు కీలక కాంగ్రెస్ నేత, బీసీ ముద్దు బిడ్డ నీలం మధు ఈ రొజు సాయంత్రం స్థానిక కాంగ్రెస్ కీలక నేత, ప్రముఖ వ్యాపార వేత్త గౌరవ శ్రీ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి తో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది..


ఇట్టి భేటీలో వారు పలు రాజకీయ, వ్యాపార విషయాలు చర్చించుకున్నారు ముదిరాజులు , బీసీ జనాభా అత్యధికంగా ఉన్న ప్రాంతం కాబట్టి ఈ మన కాంగ్రెస్ ప్రభుత్వ తరపున, తమరి తరపున అన్ని రంగాల్లో వారికి అవకాశం ఉండేలా కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన బియ్యని శ్రీనివాస్ రెడ్డి ఇటీవలే తాండూర్ నియోజక వర్గంలో బీసీలను నియమించిన, గుర్తించిన, అవకాశం ఇచ్చిన కొన్ని సందర్భాలు తెలపడం జరిగింది. ఇట్టి భేటి లో అశోక్ రెడ్డి , శ్యామ్ సుందర్ రెడ్డి , నీలం మధు మిత్ర బృందం, బుయ్యని శ్రీనివాసరెడ్డి ప్రముఖ అనుచర బృందం పాల్గొనడం జరిగింది.





# ఆరోగ్యం

## పచ్చి అరటికాయలతో ఇలా చేస్తే..!



మనకు అత్యంత తక్కువ ధరలో అందుబాటులో ఉండే పండ్లలో అరటి పండ్లు ఒకటి. వీటిల్లో ఎన్నో పోషకాలు ఉంటాయి. అవన్నీ మనకు శక్తిని, పోషణను అందిస్తాయి. ఈ క్రమంలోనే రోజూ అరటి పండ్లను తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు. అయితే డయాబెటిస్ ఉన్నవారికి పచ్చి అరటి కాయలు ఎంతో మేలు చేస్తాయని చెప్పవచ్చు. పచ్చి అరటి కాయలను రోజూ తింటుంటే డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. ఈ మేరకు సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో వెల్లడైంది. పచ్చి అరటి కాయలను బాగా కడిగి శుభ్రం చేసి వాటికి ఉడికించాలి. అనంతరం వాటిని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి మీరు రోజూ తినే ఆహారాల్లో కలిపి తినాలి. ఈ విధంగా తినడం వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అయితే పచ్చి అరటికాయలను ఉడకబెట్టాల్సిన పనిలేదని అనుకునేవారు నేరుగా కూడా తినవచ్చు. దీంతో షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. పచ్చి అరటి కాయల్లో అనేక పోషకాలు ఉంటాయి. విటమిన్లు సి, బి6, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీంతో వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. సీజనల్‌గా వచ్చే వ్యాధులు తగ్గుతాయి. పచ్చి అరటికాయలను తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. వీటిల్లో ఉండే ఫైబర్ జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. మలబద్దకం, గ్యాస్, కడుపులో మంట సమస్యలు తగ్గుతాయి. అధిక బరువు తగ్గాలనుకునేవారు పచ్చి అరటికాయలను తినడం వల్ల మేలు జరుగుతుంది. బరువును త్వరగా తగ్గించుకోవచ్చు. శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. పచ్చి అరటికాయలను తినడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. రోజూ అలసట, నీరసం ఉందని భావించేవారు పచ్చి అరటికాయలను తినడం వల్ల శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. పచ్చి అరటికాయలను కూరగా చేసుకుని కూడా తినవచ్చు. వీటి ముక్కలతో జ్యూస్ తయారు చేసుకుని ఒక కప్పు మోతాదులో తాగవచ్చు. ఎలా తీసుకున్నా అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. పచ్చి అరటికాయలతో అనేక లాభాలను పొందవచ్చు.



## పరగడుపున 5 ఆకులను తింటే...

కరివేపాకును ప్రతిరోజు వంటల్లో వేసుకుంటాం. కరివేపాకులో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. చాలామంది కూరలో కరివేపాకును తీసి పాడేస్తూ ఉంటారు. కరివేపాకు తింటే కలిగే ప్రయోజనాలు తెలిస్తే. చాలా ఆశ్చర్యపోతారు.

రోజుకి 5 కరివేపాకు ఆకులను తింటే చాలా మంచిది లేదా కరివేపాకు టీ తయారు చేసుకుని తాగవచ్చు. పదిహేను కరివేపాకు ఆకులను తీసుకుని శుభ్రంగా కడిగి, ఒక పాత్ర తీసుకుని అందులో ఒక గ్లాసు నీటిని పోసి కాస్త వేడి అయ్యాక కరివేపాకు ఆకులను వేయాలి. ఐదు నిమిషాల పాటు మరిగించాలి. మరిగిన ఈ నీటిని వడగట్టి తాగాలి. ఈ విధంగా ప్రతి రోజు ఉదయం పరగడుపున తాగాలి. ఈ విధంగా తాగటం వల్ల జీర్ణ సంబంధ సమస్యలైన గ్యాస్, కడుపు ఉబ్బరం, కడుపులో మంట, మలబద్ధకం వంటి సమస్యలు అన్ని తొలగిపోతాయి. డయాబెటిస్ ఉన్న వారిలో రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణలో ఉంటాయి. ఈ మధ్య జరిగిన పరిశోధనలో ఈ విషయం తెలిసింది ఒత్తిడి తగ్గి ప్రశాంతం గా ఉంటారు. యాంటీ ఆక్సిడెంట్ సమృద్ధిగా ఉండటం వల్ల ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తుంది. గర్భిణీలు ఈ టీ తాగితే వాంతులు వికారం తగ్గుతాయి. అలాగే కొంతమంది ప్రయాణాలు చేసినప్పుడు వాంతులు అవుతుంటాయి. అలాంటి వారు ప్రయాణం చేయటానికి ముందు కరివేపాకు టీ తాగితే ప్రయాణాల్లో వాంతులు అవ్వకుండా ఉంటాయి. అధిక బరువును తగ్గించటంలో కూడా చాలా సహాయపడుతుంది.


## ఆరోగ్యవంతమైన చర్మానికి...



చర్మ సౌందర్యానికి రసాయనాలతో చేసిన ఉత్పత్తుల కంటే మెరుగైన ఫలితాలనిచ్చే సహజసిద్ధమైన వనరులెన్నో ఉన్నాయి. అలాంటి వాటిల్లో వేప, తులసి, పసుపు చర్మానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. వేప: ఇందులో యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్, యాంటీవైరల్ లక్షణాలు పుష్కలం. చర్మ సంబంధిత ఇన్‌ఫెక్షన్లను నియంత్రించడంలో వేప ఆకు బాగా ఉపయోగపడుతుంది. చర్మంపై మంట తగ్గిస్తుంది. వేప కలిపిన నీటితో స్నానం చేస్తే ఎన్నో చర్మ వ్యాధులను దూరంగా పెట్టచ్చు.

పసుపు: మన వంటింట్లో అనాదిగా ఉపయోగిస్తున్న అద్భుత పదార్థం పసుపు. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, యాంటీఇన్‌ఫ్లమేటరీ కాంపోనెంట్స్ అధిక మొత్తంలో ఉంటాయి. మొటిమలు, వాటివల్ల ఏర్పడే మచ్చలు, వృద్ధాప్యపు ఛాయలు, సొరియాసిస్ వంటి అనేక చర్మ సమస్యలకు ఔషధంలా పని చేస్తుంది. రోజూ వంటల్లోనే కాకుండా పాలల్లో కూడా పసుపు వేసుకొని తాగితే మంచి ఫలితాలుంటాయి. తులసి: ఇందులోని యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు చర్మంపై నల్లమచ్చలు, మొటిమలు, ఇన్‌ఫెక్షన్లు తగ్గించడంలో దోహదపడతాయి. తులసిలో విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్స్ అధికం. ఇది రక్తప్రసరణను ప్రేరేపించి జుట్టు పెరగడానికి ఉపకరిస్తుంది.

## పార్టీకి వెళ్లే 5 నిమిషాల ముందు ఇలా చేస్తే



ప్రతి ఒక్కరు ముఖం అందంగా ఉండాలని కోరుకుంటారు. దాని కోసం ఎంత ఖర్చుకైనా వెనకాడరు. అయితే ఇప్పుడు మనం ముఖం తెల్లగా కాంతివంతంగా మారటానికి చాలా తక్కువ ఖర్చుతో ఒక మంచి చిట్కాను తెలుసుకుందాం. చాలా సులభంగా చేసుకోవచ్చు. ముఖ్యంగా ఫంక్షన్స్ కి వెళ్ళటానికి ముందు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. సాదరణంగా మనం ఏదైనా ఫంక్షన్ కి వెళ్లాలని అనుకున్నప్పుడు బ్యూటీ పార్లర్ కి వెళ్లి వేలు ఖర్చు పెట్టి రకరకాల ఫేషియల్స్ చేయించుకుంటాం. ఆలా చేయించుకుంటే ముఖం అందంగా మెరిసిపోతూ ఉంటుందని భావిస్తాం. అయితే ఎటువంటి బ్యూటీ పార్లర్ అవసరం లేకుండా ఇప్పుడు చెప్పే చిట్కా పాటిస్తే ముఖం అందంగా, ప్రకాశవంతంగా మారుతుంది. ఒక బౌల్ లో కొంచెం ఫెయిర్ అండ్ లవ్లీ వేసి దానిలో ఒక స్పూన్ నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్ ని ముఖానికి రాసి 2 నిమిషాల పాటు సున్నితంగా మసాజ్ చేసి పది నిముషాలు అయ్యాక ముఖాన్ని తడి కాటన్ తో తుడవాలి. 5 నిముషాలు అయ్యాక ముఖాన్ని చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.. ఫెయిర్ అండ్ లవ్లీలో నిమ్మకాయ కలపటం వలన బ్లీచింగ్ ఏజెంట్ గా పనిచేసి ముఖం మీద ఉన్న దుమ్ము,ధూళి వంటి వాటిని తొలగించి తెల్లగా,ప్రకాశవంతంగా మారుస్తుంది. ఈ చిట్కా చాలా బాగా పనిచేస్తుంది.

## లోపాలను సరిచేసే పొన్నగంటి కూర..!



ప్రస్తుతం మనం తినే ఆహారాలు, తాగే ద్రవాలు, పీల్చే గాలిలో కాలుష్య కారకాలు, రసాయనాలు అధికంగా ఉంటున్నాయి. దీంతో అవి మన రక్తంలోనూ కలిసి పోతున్నాయి. ఈ క్రమంలో మనం ఎన్నో అనారోగ్యాల బారిన పడుతున్నాం. అయితే ఇలాంటి అనారోగ్యాల నుంచి మనల్ని రక్షించేందుకు పొన్నగంటి కూర ఎంతగానో ఉపయోగపడుతుంది. దీన్ని తరచూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. 1. పొన్నగంటి కూరలో అనేక పోషకాలు ఉంటాయి. అందువల్ల ఇది మన రక్తాన్ని శుద్ధి చేస్తుంది. రక్తం బాగా తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనత సమస్య ఉన్నవారు రోజూ ఈ ఆకుకూరను తీసుకోవాలి. దీంతో ఆ సమస్య నుంచి బయట పడవచ్చు. 2. అధిక బరువు తగ్గాలనుకునేవారు పొన్నగంటి కూరను రోజూ తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు. శరీరంలోని కొవ్వు కరుగుతుంది. 3. పొన్నగంటి కూరలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును పెంచుతుంది. కంటి సమస్యలను తగ్గిస్తుంది. రోజూ కంప్యూటర్ల ఎదుట కూర్చుని పనిచేసేవారు ఈ కూరను తినడం వల్ల ఎంతగానో ప్రయోజనం కలుగుతుంది. కళ్లను సంరక్షించుకోవచ్చు. కంటి చూపు రెట్టింపవుతుంది. స్పష్టంగా కనిపిస్తుంది. 4. పొన్నగంటి కూరలో ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల మాంసాహారం తినలేని వారికి ఇదొక బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. 5. అధిక బరువు తగ్గాలనుకునేవారికి, కొలెస్ట్రాల్ లెవల్స్ ఎక్కువగా ఉన్నవారికి పొన్నగంటి కూర ఎంతో మేలు చేస్తుంది. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్ ను తగ్గించుకోవచ్చు. దీని వల్ల హార్ట్ ఎటాక్‌లు రాకుండా ఉంటాయి. 6. పొన్నగంటి కూరను తినడం వల్ల పలు రకాల క్యాన్సర్‌లు రాకుండా చూసుకోవచ్చు. చర్మం, ఎముకలు తదితర క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. 7. వీర్యం ఎంత ఎక్కువగా ఉత్పత్తి అయినా అందులో లోపం ఉంటే పురుషులకు సంతానం కలిగే అవకాశాలు తగ్గిపోతాయి. అయితే పొన్నగంటి కూరను రోజూ తింటుంటే.. వీర్య కణాల్లో ఉండే లోపం తగ్గుతుంది. వీర్య కణాల నాణ్యత పెరుగుతుంది. దీంతోపాటు వీర్యం ఎక్కువగా తయారవుతుంది. దీని వల్ల పురుషులకు సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి. కనుక పురుషులు రోజూ పొన్నగంటి కూరను తినాలి. 8. డయాబెటిస్ సమస్య ఉన్నవారు ఈ కూరను తినడం వల్ల షుగర్ లెవల్స్ ను తగ్గించుకోవచ్చు. జీర్ణ సమస్యలు ఉన్నవారు తింటే ఆ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

## తమలపాకులు, నాలుగు మిరియాలు వేసి అలా చేసి తాగితే..



శీతాకాలం వచ్చిందంటే ఎటు చూసినా మంచుదుప్పటి పరుచుకుని వుంటుంది. దానితో పాటే సీజనల్ వ్యాధులు కూడా తరుముకుంటూ వస్తాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు వచ్చేస్తాయి. ఈ కరోనా కాలంలో నాలుగు తుమ్ములు తుమ్మినా భయపడిపోవాల్సిన పరిస్థితి వచ్చేస్తోంది. ఐతే సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం వుంది కనుక వాటిని అడ్డుకునేందుకు ఇంటి చిట్కాలను పాటించాలి. దగ్గు, ఛాతీ నొప్పితో బాధపడుతున్నప్పుడు ప్రతిరోజూ ఉదయం మూడు కప్పుల నీళ్లలో రెండు తమలపాకులు, నాలుగు మిరియాలు వేసి సగం అయ్యేవరకు నీటిని మరిగించి అందులో ఒక టీస్పూన్ తేనె కలుపుకుని తాగాలి. దగ్గు నుండి ఉపశమనం పొందడానికి తులసి ఆకులను తేనెతో కలిపి పరగడుపున తీసుకోవాలి. దానిమ్మ తొక్కలను పొడి చేసి ఉదయాన్నే ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ కలిపి తీసుకుంటే రక్త శుద్ధి జరుగుతుంది. వెన్నునొప్పితో బాధపడేవారు నువ్వుల నూనె లేదా ఆముదంలో వెల్లుల్లి రెబ్బలు వేసి ఐదు నిమిషాల పాటు సన్నని మంటపై మరిగించాలి. ఈ నూనెతో వెన్నుకు మర్దనా చేయాలి. అలాగే వెన్ను నొప్పి ఉన్నచోట అల్లం పేస్టుతో మర్దనా చేసినా నొప్పి తగ్గుతుంది. ఏదైనా గాయాలు తగిలి రక్తం కారుతుంటే చందనం పొడిలో కొద్దిగా నీటిని కలిపి పేస్టులా చేసుకుని గాయానికి రాయాలి.

## సిగరెట్ తాగే వారి పక్కనే ఉంటున్నారా..?



పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం క్యాన్సర్ కి కారకం.. ఇక ఇలాంటి బోర్డులు ఎక్కడికి వెళ్ళినా కనిపిస్తూ ఉంటాయి. ఇక సినిమాలకు వెళ్ళినప్పుడు అయితే పొగతాగడం వల్ల ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయన్న విషయాన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపిస్తూ ఉంటారు. అయితే జనాలలో మార్పులు తీసుకువచ్చేందుకు అటు అధికారులు ఎంత ప్రయత్నాలు చేస్తున్నా ఎక్కడఎవరి లో మార్పు వచ్చినట్లు మాత్రం కనిపించడం లేదు. నేటి రోజుల్లో సిగరెట్ తాగే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది తప్ప ఎక్కడ తగ్గడం లేదు. ఒకప్పుడు వృద్ధ వయసు వారు మాత్రమే పొగ తాగే వారు. కానీ నేటి రోజుల్లో అప్పుడప్పుడే ఎదుగుతున్న పిల్లలు సైతం సిగరెట్ తాగుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. సిగరెట్ తాగడం అనేది నేటి రోజుల్లో ఒక ట్రెండ్ గా మారిపోయింది అని చెప్పాలి. దీంతో చిన్న ల నుంచి పెద్దల వరకు కూడా ప్రతి ఒక్కరూ సిగరెట్ తాగుతూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. సిగరెట్లు తాగడం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్ వస్తుంది అని తెలిసినప్పటికీ ఎవరు జాగ్రత్త పడటం లేదు అని చెప్పాలి. అయితే సిగరెట్ తాగుతున్న వారు వారి ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవడమే కాదు పక్కన ఉన్న వారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారని నిపుణులు చెబుతూనే ఉన్నారు. సిగరెట్ తాగుతున్న వారి పక్కన ఉన్న వారు ఆ పొగను పీల్చడం వల్ల వారి కూడా ఇండైరెక్టుగా ఆరోగ్యానికి చేటు చేసుకున్నట్లు అవుతుందని అంటున్నారు నిపుణులు. సాధారణంగా ఎవరైనా సిగరెట్ తాగుతుంటే పక్కనున్న వారు ఎవరో సిగరెట్ తాగితే మనకు ఏమవుతుందిలే అంటూ అనుకుంటారు. అలా అనుకున్నారు అంటే పొరపాటే.. ఎందుకంటే పక్కన ఎవరో సిగరెట్ తాగుతున్నప్పటికీ అతని బయటకి వచ్చే పొగ పీలిస్తే పక్కవాళ్ళ ఆరోగ్యానికి కూడ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ముఖ్యంగా చిన్న పిల్లలకు ఇది మరింత ప్రమాదకరం అంటూ చెబుతున్నారు నిపుణులు. చిన్నప్పుడు ఇతరులు వదిలిన సిగరెట్ పొగను పీల్చడం వల్ల ప్రభావానికి గురైన ఆడ పిల్లల్లో పెద్దయ్యాక కీళ్ల నొప్పులు తలనొప్పి ఎక్కువగా ఉంటుందని ఇటీవల నిర్వహించిన ఓ అధ్యయనంలో వెల్లడైంది ధూమపానానికి రుమటాయిడ్ ఆర్థరైటిస్ కు ప్రత్యక్ష సంబంధం ఉంది అంటూ నిపుణులు చెబుతున్నారు. అందుకే సిగరెట్ తాగేవారి పక్కన ఉండకపోవడం ఎంతో మంచిది అని అంటున్నారు నిపుణులు.



## నిమ్మరసం ఎక్కువగా తాగుతున్నారా.

ప్రస్తుతం ఉన్న పరిస్థితిలో శరీరంలో రోగనిరోదక శక్తి పెరుగుతుందని ప్రతి ఒక్కరూ నిమ్మరసం తాగుతున్నారు. అయితే నిమ్మరసం ఎక్కువగా తీసుకుంటే ఏమి అవుతుందో తెలుసుకుందాం. నిమ్మరసంలో సిట్రిక్ యాసిడ్ ఉండుట వలన పుల్లని రుచిని కలిగి ఉంటుంది. సిట్రిక్ యాసిడ్ పంటి ఎనామిల్ మీద ప్రభావంచూపుతుంది . పంటి మీద ఉన్న ఎనామిల్ పళ్లను రక్షిస్తుంది. అలాగే దంతాల లైఫ్ ని పెంచుతుంది ఎనామిల్. దంతాలకు ఎనామిల్ అనేది ఒక రక్షణ కవచం అని చెప్పవచ్చు. దంతాల మీద ఎనామిల్ సరిగ్గా లేకపోతె దంతాలు పుచ్చటం మరియు అరిగిపోవటం వంటివి జరుగుతాయి. దంతాలపై ఎనామిల్ బాగా ఉన్నంత కాలం దంతాల సమస్యలు ఏమి రావు. ఎనామిల్ చాలా స్ట్రాంగ్ గా ఉంటుంది. ఎంత వేడిని అయినా తట్టుకుంటుంది.

అలాంటిది ఎనామిల్ ని నిమ్మరసం పాడు చేసేస్తుంది. నిమ్మరసంలో ఉండే సిట్రిక్ యాసిడ్ ఎనామిల్ ని తినేస్తుంది. దాంతో సమస్యలు రావటం ప్రారంభం అవుతుంది. నిమ్మరసం ను డైరెక్ట్ గా తీసుకుంటే ఎనామిల్ తింటుంది. కొంత మంది నిమ్మ బద్ద మీద ఉప్పు,కారం వేసుకొని తింటూ ఉంటారు. అలాంటి వారికీ నిమ్మరసం డైరెక్ట్ గా పంటి మీద పడుతుంది. అప్పుడు నిమ్మరసంలో ఉన్న సిట్రిక్ యాసిడ్ పంటి మీద ఉన్న ఎనామిల్ ని దెబ్బతీస్తుంది. ఎప్పుడు ఆలా డైరెక్ట్ గా నిమ్మరసాన్ని వాడకూడదు. నిమ్మరసం పంటికి తగలగానే జివ్వుమని లాగుతుంది. ఆలా జివ్వుమని అంటే నిమ్మరసం ప్రభావం పంటి మీద పడినట్టే. నిమ్మరసాన్ని నీటిలో కలుపుకొని పళ్ళకు తగలకుండా తాగాలి.

## కొత్త సంవత్సరంలో ఈ వాస్తు టిప్స్ పాటిస్తే.. ఏడాది పొడవునా ఇంట్లో ఆనందాలే..!

ప్రతి ఒక్కరూ కొత్త సంవత్సరాన్ని సరికొత్తగా ప్రారంభించాలని కోరుకుంటారు. సంవత్సరంలోని తొలిరోజు బాగుంటే ఆ సంవత్సరం అంతా బాగానే గడుస్తుందని నమ్ముతుంటారు. అందుకే 2022వ సంవత్సరం మొదటి రోజున ఇంటి ప్రధాన ద్వారంపై స్వస్తిక్ రాశిని రాయాలని చూచిస్తుంటారు. దీని వల్ల ఇంట్లో పాజిటివ్ ఎనర్జీ ప్రవహిస్తుందని చెబుతున్నారు. ఇంటి ఉత్తర దిక్కు సంపదకు దేవుడు అయిన కుబేరునికి ఆస్థానంగా చెబుతుంటారు. అందువల్ల, వాస్తు ప్రకారం, ఈ దిశలో ప్రత్యేక శ్రద్ధ ఉంచాల్సిన అవసరం ఉంది. ఉత్తర దిశలో కుబేరుడి విగ్రహాన్ని ఉంచడం వల్ల ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు ఎప్పటికీ రావని అంటుంటారు. ఇంట్లో ఉత్తర దిశ సంపదకు చాలా ముఖ్యమైనదిగా పరిగణిస్తారు. చిరిగిన బట్టలు, చెత్త, పలిగిన ఎలక్ట్రానిక్స్ ఈ దిశలో ఎప్పుడూ ఉంచకూడదని వాస్తు నిపుణులు అంటున్నారు. వాస్తు ప్రకారం, ఇంట్లో సానుకూల శక్తి ప్రవాహానికి ఇంటి తూర్పు దిశలో మొక్కలను నాటాలి. నూతన సంవత్సరం రోజున మొక్కలకు నీరు పోస్తే ఇంట్లోకి ధనం వచ్చే అవకాశం ఉందంట. కుటుంబ సభ్యుల మధ్య సోదరభావం కూడా కొనసాగుతుందంట. నూతన సంవత్సరాది రోజు సాయంత్రం పూజలు చేసి ఇంట్లో గంగాజలం చల్లితే అంతా మంచి జరుగుతుందని అంటున్నారు. ఈ రోజున పూజగదిలో శంఖాన్ని తప్పనిసరిగా ఉంచాలని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల ఇంట్లో సుఖశాంతులు నెలకొంటాయని నమ్మకంగా చెబుతున్నారు.

## స్లీపింగ్ పిల్స్ వాడటం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్



నిద్ర పట్టని వారు నిద్ర మాత్రలను వేసుకుంటూ ఉంటారు. ఈ మధ్య కాలంలో నిద్ర సమస్య అనేది ఒక పెద్ద అనారోగ్య సమస్యగా మారింది. శరీరానికి నిద్ర కారణముగా విశ్రాంతి లభిస్తుంది. అయితే బిజీ జీవనశైలి,ఒత్తిడి వంటి కారణాలతో నిద్ర రావటం అనేది కష్టంగా మారిపోయింది. కొంతమంది నిద్ర మాత్రలు వాడుతూ ఉన్నప్పుడు అవి అలవాటు అయ్యిపోయి నిద్ర మాత్రలు వేసుకుంటేనే నిద్ర వచ్చే పరిస్థితికి దారితీస్తుంది. నిద్ర మాత్రలు ఆరోగ్యానికి అసలు మంచివి కావు. వాటిని వేసుకోవటం వలన అనేక సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. ఇప్పుడు వాటి గురించి వివరంగా తెలుసుకుందాం. నిద్ర పట్టనప్పుడు నిద్ర మాత్రలు వేసుకుంటే తాత్కాలికంగా నిద్ర పడుతుంది. ఆలా అలవాటు పెరిగి నిద్ర మాత్రల డోస్ పెంచాల్సిన అవసరం వస్తుంది. అప్పుడు శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. నిద్ర మాత్రలు వేసుకోవటం వలన సెమీ కాన్సియస్ నెస్ పెరుగుతుంది. ఆ సమయంలో కలత నిద్ర,నిద్రలేమి సమస్యలు ఉత్పన్నం అవుతాయి. అంతేకాక నిద్ర పోతున్నసమయంలో అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. నిద్ర మాత్రలు వేసుకోవటం అనేది ఒక వ్యసనముగా మారుతుంది. ఒకసారి అలవాటు పడితే మానటం చాలా కష్టం అవుతుంది. ఒకవిధంగా చెప్పాలంటే డ్రగ్స్ కి బానిస అయినట్టే. నిద్ర మాత్రలు వేసుకొనే వారికి గుండె జబ్బులు,చర్మ ఎలర్జీలు వంటివి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి నిద్ర మాత్రలు వేసుకోవటనికి ముందు డాక్టర్ ని తప్పనిసరిగా సంప్రదించాలి. ముందుగా ఏకాగ్రత దెబ్బతింటుంది. జ్ఞాపక శక్తి ప్రభావితమవుతుంది. శారీరకంగా కూడా పని సామర్థ్యం తగ్గిపోతుంది. పగటి నిద్ర, ఆందోళన, చికాకు.. భావోద్వేగాలు మారిపోతాయి. నిద్రమాత్రలు ఎక్కువగా తీసుకోవడం వల్ల మెమరీ లాస్ అవుతుంది.

# వాదనలు అనవసరం!

పెండింగ్ సమస్యల పరిష్కారానికి చంద్రబాబు ముందుకు రావడం పట్ల రేవంత్ రెడ్డి కూడా కృతజ్ఞతలు తెలిపారు. కూర్చుని పరిస్కరించుకుందాం.. ఎజెండాలో భాగంగా తొలుత ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పెండింగ్లో ఉన్న విభజన సమస్యలను వివరించారు. 9, 10వ షెడ్యూళ్లలోని అంశాలు, తెలంగాణ పరిధిలో ఉన్న వివిధ ప్రభుత్వ సంస్థల ఆస్తుల పంపకాలు, విద్యుత్ బకాయిలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీ సీఎస్ వీరబ్బుమార్ ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన అంశాన్ని ప్రస్తావించగా.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకున్నారు. వివాదాల పరిష్కారం కోసమే సమావేశం ఏర్పాటు చేసుకున్నప్పుడు వాదనలు అనవసరమని స్పష్టం చేశారు. ఏదైనా కూర్చొని పరిష్కరించుకోవాలని రేవంత్ తోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. మరోవైపు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి.. ఉద్యోగుల విభజన, ఏడు విలీన మండలాలు, భద్రాచలం పరిధిలోని 5 గ్రామాల అంశం, టీటీడీలో, కోస్తా తీర ప్రాంతంలో వాటాలు, ఏపీలోని ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల పంపకాలు మొదలైన అంశాలను ప్రస్తావించారు. చివరగా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ సీఎస్ల ఆధ్వర్యంలో ఒక అధికారుల కమిటీ, మంత్రుల ఆధ్వర్యంలో మరో కమిటీ ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఇక ఇరు రాష్ట్రాల ప్రజాప్రతినిధులు పరస్పరం గౌరవించుకునే విధంగా ప్రొటోకాల్ నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించారు. సాదర స్వాగతంతో.. మనసారా నవ్వుకుంటూ... ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో ప్రజాభవన కు చేరుకోగా.. సీఎం రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు సాదరంగా స్వాగతం పలికారు. సమావేశ మందిరంలోకి వెళ్లిన తరువాత ఏపీ సీఎం చంద్రబాబును సీఎం రేవంత్ శాలువాతో సత్కరించి.. కాళోజీ రాసిన 'నా గొడవ' పుస్తకాన్ని బహూకరించారు.

నంది జ్ఞాపికను అందజేశారు. తర్వాత చంద్రబాబు సీఎం రేవంత్కు శాలువా కప్పి సత్కరించి, వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని బహూకరించారు. సమావేశం తర్వాత ఏర్పాటు చేసిన విందులో హైదరాబాదీ దమ్ బిర్యానీతోపాటు ఆమ్లెట్లు, చేపల కూర వంటి వంటకాలను వడ్డించారు. తిరిగి వెళ్లే సమయంలో రేవంత్, చంద్రబాబు ముచ్చట్లాడుకుంటూ కనిపించారు. ఏదో అంశం ప్రస్తావనకు రాగా నవ్వుకుంటూ బయటికి వచ్చారు.

# ఉత్తరాఖండ్, మహారాష్ట్రాలలో భారీ వర్షాలు

దీంతో భారత వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. ఉత్తరాఖండ్లోని గర్వాల్ ప్రాంతంలో నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. దీంతో చార్ థామ్ యాత్రను వాయిదా వేసినట్లు గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే తెలిపారు. వర్షాల కారణంగా చమోలీ జిల్లాలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఫలితంగా వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కర్ణప్రయాగ, గౌచర్ మధ్యలోని బద్రీనాద్ నేషనల్ హైవేపై శనివారం ప్రమాదం చోటుచేసుకుంది.

హైదరాబాద్కు చెందిన ఇద్దరు వ్యక్తులు బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని బైక్పై తిరిగొస్తుండగా.. మార్గమధ్యంలో కొండచరియలు విరిగి పడ్డాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అదే రోజు రాంనగర్ లోని ఓ వంతెన కూలిపోయింది. రెడ్ అలర్ట్ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అన్ని జిల్లాల కలెక్టర్లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ఆదేశించారు. మరోవైపు నేపాల్లో సైతం భారీ వర్షాలు, వరదలతో పాటు కొండచరియలు విరిగిపడిన ప్రమాదాల్లో ఇప్పటికే 14మంది మృతి చెందగా, మరో ఏడుగురు గల్లంతయ్యారు. నేపాల్ సహా బంగ్లాదేశ్తో పాటు భారత్లోని హిమాలయా ప్రాంత రాష్ట్రాలు ఉత్తరఖండ్, అస్సాం, హిమాచల్ ప్రదేశ్లలో సైతం భారీ వర్షాలు, వరదలు, కొండ చరియాల విరిగిపడుతున్నాయి.

### మహారాష్ట్రాలో భారీ వర్షాలు

మహారాష్ట్రలోని రాణేలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయాన్నే గాలులతో కూడిన వాన బీభత్సం సృష్టించింది. ఈ వర్షం దాటికి పలుచోట్ల లోకల్ రైళ్లు తాత్కాలికంగా రద్దు కాగా.. కొన్ని భవనాలు జలదిగ్బందంలో చిక్కుకున్నాయి. రానేలోని షాపూర్ ప్రాంతంలో ఓ రిసార్టును వరదనీరు చుట్టుముట్టగా.. అందులో చిక్కుకున్న 43 మందికి పైగా పర్యటకులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు ఎన్డీఆర్ఎఫ్ అధికారులు వెల్లడించారు. బోట్లు, లైఫ్ జాకెట్ల సాయంతో వారిని కాపాడినట్లు తెలిపారు. వర్షాకాలం నేపథ్యలో ముందస్తు సన్నద్ధతలో భాగంగా ముంబయి, రాణే, పాల్ఘార్ జిల్లాల్లో పలుచోట్ల 13 ఎన్టీఆర్ఎఫ్ బృందాలను మోహరించి ఉంచినట్లు పేర్కొన్నారు. భారీ వర్షం నేపథ్యంలో కసర- టిట్వాలా స్టేషన్ల మధ్య పలు లోకల్ రైళ్ల సర్వీసుల్ని రద్దు చేసినట్లు సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు

# సయోధ్యా?.. సమరమా?.. తొలి సమావేశాల్లోనే ఢీ అంటే ఢీ

హోరాహోరీగా సాగిన ఎన్నికల అనంతరం కొలువుదీరిన లోక్సభ తొలి సమావేశాల్లోనే అధికార ఎన్డీయే, ప్రతిపక్ష ఇండియా కూటమి ఢీ అంటే ఢీ అనే పద్ధతిలో మాట యుద్ధానికి దిగాయి. దీంతో రానున్న రోజుల్లో సైతం పార్లమెంటు సమావేశాలు ఉభయ పక్షాల మధ్య నువ్వా? నేనా? అనే తీరులోనే సాగే అవకాశం ఉన్నదనే చర్చలు జరుగుతున్నాయి. మొత్తానికి గత రెండు లోక్సభలకు భిన్నంగా మోదీ మూడో హయాం సాగబోతున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంఖ్యాబలం రీత్యా అధికారపక్షంతో దాదాపు సమాన స్థాయిలో ప్రతిపక్షం ఉన్నది. బీజేపీ పదేళ్ల తర్వాత సొంతగా మెజార్టీ లేక, భాగస్వామ్య పార్టీలపై ఆధారపడాల్సిన గడ్డు స్థితిని ఎదుర్కొంటున్నది. మరోవైపు ప్రతిపక్షం పదేళ్ల తర్వాత లోక్సభలో నాయకుడిని కలిగి ఉన్నది. అయినా.. సంఖ్యాబలంలో తగ్గినా.. తమ వైఖరిలో మార్పేమీ ఉండబోదన్న సంకేతాలను బీజేపీ ఈ సమావేశాల ద్వారా ఇచ్చిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రొటెం స్పీకర్ ఎంపిక, స్పీకర్ ఎన్నిక, డిప్యూటీ స్పీకర్ పదవి విషయంలో ప్రతిపక్షాల డిమాండ్లను కనీసంగా పట్టించుకోకపోవడాన్ని ఇందుకు ఉదాహరణగా చూపుతున్నారు

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు సమాధానం ఇచ్చిన ప్రధాన మంత్రి ఎన్డీయే వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, వరుసగా మూడోసారి ప్రతిపక్షం ఓడిపోయిందని చెప్పారు. కాంగ్రెస్ను పరాన్న జీవి పార్టీగా అభివర్ణించిన మోదీ.. మిత్రపక్షాల సహకారంతోనే 99 సీట్లు తెచ్చుకోగలిగిందని అన్నారు. మరోవైపు ఇండియా కూటమి పటిష్టంగానే ఉన్నదని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటులో చాటి చెప్పాయి. లోక్సభలో మాట్లాడిన ప్రతిపక్ష పార్టీల ఎంపీలు.. మోదీ చరిష్మా కోల్పోయారని, మెజార్టీకూడా సాధించుకోలేని మోదీకి దేశానికి నాయకత్వం వహించే నైతిక అధికారం లేదని తేల్చి చెప్పాయి.ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష కూటమి ప్రధానంగా ప్రస్తావిస్తూ వచ్చిన రాజ్యాంగానికి ముప్పు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, విద్వేష ప్రచారాలు, రైతుల ఈతిబాధలు, అగ్నివీర్ పథకం వంటివాటిని ప్రతిపక్ష నేతగా తన తొలి ప్రసంగంలో రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. నీట్ అంశాన్ని సైతం ప్రస్తావించారు. ఇక్కడ ప్రతిపక్ష కూటమిలో ఒక లోపం కనిపించింది. స్పీకర్ ఎన్నిక విషయంలో కాంగ్రెస్, తృణమూల్ భిన్నంగా స్పందించాయి. స్పీకర్ ఓంబిర్లా ఎమర్జెన్సీ ప్రస్తావన చేసినప్పుడు కాంగ్రెస్ నిరసనలో తృణమూల్ భాగస్వామి కాకపోవడం గమనార్హం. మొత్తంమీద కొత్త లోక్సభ తొలి సమావేశాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విభేదాలు మరింత పెరిగాయనే అభిప్రాయం సర్వత్రా వినిపిస్తున్నది. అంతేకాదు.. ఇంకా రెండు పక్షాలూ ఎన్నికల ప్రచారం మూడ్ నుంచి ఇంకా బయటపడినట్టు కూడా కనిపించడం లేదు



### తీరు మార్చుకోని ప్రధాని

బీజేపీకి మెజార్టీ లేనప్పటికీ, తాను రెండు కీలక భాగస్వామ్య పక్షాలపై ఆధారపడినప్పటికీ ప్రధాని మోదీ తన వ్యవహారశైలి మార్చుకున్నట్టు కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. 18వ లోక్సభ ప్రారంభ సమావేశాల్లో ఆయన మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించారని పలువురు చెబుతున్నారు. ఆయన రెండు గంటల పాటు ప్రసంగించినంత సేపూ ప్రతిపక్షాలు సేవ్ మణిపూర్, భారత్ జోడో అంటూ నినాదాలు చేయడం వినిపించింది. గతంలో ఏ ప్రధాన మంత్రి తన ప్రసంగం సమయంలో ఇంతటి సుదీర్ఘ నిరసనలు, నినాదాలు ఎదుర్కొనలేదేమో! మోదీ ప్రసంగంలో మూడు అంశాలు కీలకంగా ఉన్నాయి. ఒకటి.. రాహుల్గాంధీని, కాంగ్రెను తీవ్రస్థాయిలో విమర్శించడం, రెండోది వికసిత్ భారత్ అని పదే పదే చెప్పుకోవడం, మూడోది హిందూ మతానికి బలమైన సమర్థన వాస్తవానికి ఈ మూడు కొత్తగా చెప్పినవేమీ కాదు.. ఎన్నికల ప్రచారంలో చెప్పిన ఇవే అంశాలు బీజేపీకి 63 సీట్లను తగ్గించి, సొంతగా మెజార్టీకి దూరంగా నిలిపాయి. నిజానికి మూడో మూడో విడత పాలన రెండు ప్రధాన పరీక్షలు యూజీసీ నెట్, నీట్లలో అవకతవకలు, గొప్పగా చెప్పుకొన్న మౌలిక వసతులైన విమానాశ్రయాల్లో కూలిన కప్పులు, రైలు ప్రమాదాలు, భారీ ఎక్స్ప్రెస్ హైవేల్లో పగుళ్లు, ఆఖరుకు కొత్తగా నిర్మించిన రామాలయంలో వర్షపు నీటి లీకేజీలతో మొదలైంది. వీటికి తాజాగా హత్రాస్లో ఘోరమైన తొక్కిసలాట జమకూడింది. ఇక మణిపూర్ అంశం సరేసరి. లోక్సభలో మాట్లాడేందుకు ఇన్నర్ మణిపూర్ ఎంపీ బిమొల్ అకోయిజామ్కు అర్ధరాత్రికి అవకాశం ఇచ్చారు. విశేషం ఏమిటంటే.. లోక్సభలో మోదీ ప్రసంగంలో ఈ అంశాలేవీ చోటుచేసుకోలేదు. నీట్, యూజీసీ నెట్పై ఏదో మాటవరుసకు తేల్చిపారేశారు. రాహుల్ ప్రసంగంలో అనేక భాగాలను తొలగిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం అధికార ప్రతిపక్షాల మధ్య మరింత ఆజ్యం పోసిందని విశ్లేషకులు అంటున్నారు. ప్రతిపక్ష నేత ప్రసంగంలో ఇంత భారీ కోతలు కూడా బహుశా ఇదే తొలిసారి అని చెబుతున్నారు. సాధారణంగా ప్రధాని మాటలకు ఎంత విలువ ఉంటుందో ప్రతిపక్ష నేతకూ కూడా అంతే విలువ ఉంటుందని ఒక సీనియర్ జర్నలిస్టు చెప్పారు.

కానీ.. తొలి సమావేశాల్లోనే ప్రతిపక్ష నేత ప్రసంగంలో భారీ కోతలు విధించడం రాబోయే రోజుల్లో అధికార, విపక్షాల మధ్య నెలకొనే పరిస్థితికి సంకేతంగా నిలుస్తున్నదని అన్నారు. గత రెండు సభల కంటే భిన్నంగా ఈసారి సమావేశాలు కొనసాగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అంచనా వేశారు. లోక్సభలో బలాబలాల్లో విప్లవాత్మక మార్పు ఉన్న విషయాన్ని గుర్తించాలని ఆయన అభిప్రాయపడ్డారు. 234 మంది సభ్యులతో బలంగా ఉన్న ప్రతిపక్షం గొంతు అణచాలంటే సాధ్యం కాదని చెప్పారు.

పదేళ్ల పాలనలో సాగిన లోటుపాట్లపై ఏనాడు ఆత్మవిమర్శకు.. భేషరం సమీక్షకు ఆసక్తి చూపని కేసీఆర్, ఆయన పరివార్ కేటీఆర్, హరీశ్రావు సహా అంతా ప్రజాతీర్పునే తప్పుబడుతూ పదేపదే అసంబద్ధ వ్యాఖ్యలు కొనసాగిస్తునే ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం నిర్వహించిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి సమీక్షా సమావేశాలు.. అనంతరం లోక్సభ నియోజకవర్గ సన్నాహక సమావేశాల్లోనూ.. బస్సు యాత్ర ప్రచార సభల్లోనూ పాలిచ్చే బర్రెను కాదని దున్నపోతును తెచ్చుకున్నారంటూ వారు ప్రజాతీర్పుపై తమ అక్కసును వెళ్లగక్కారు. ఏ గాలి మాయలోపడి జనం కాంగ్రెస్కు ఓట్లేశారని.. ప్రజల గుండెలను చీల్చితే కేసీఆర్ కనిపిస్తారని సోత్కర్ష చెప్పుకున్నారు. జనం కేసీఆర్ మాటలను విశ్వసించకుండా లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ను సున్నాకు దిగజార్చారు. అయినా సత్యం గ్రహించలేనట్లుగా ఇప్పుడు ఫామ్హౌస్ వేదికగా సాగుతున్న ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీల.. జిల్లాల వారిగా పార్టీ నాయకులతో నిర్వహిస్తున్న భేటీలు.. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల సమావేశాల్లోనూ కేసీఆర్ అసెంబ్లీ, లోక్సభ ఎన్నికల ఫలితాలను ప్రజాస్వామిక స్ఫూర్తితో స్వీకరించకుండా తన వైఖరిని మార్చుకోకుండా

# తెలుగుజాతి ఉన్నంత వరకు టీడీపీ ఉంటుంది

హైదరాబాద్ :- తెలుగుజాతి ఉన్నంత వరకు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉంటుందని టీడీపీ జాతీయ అధ్యక్షులు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తామని స్పష్టం చేశారు. నాలుగో సారి సీఎం అయ్యాక తొలిసారి హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ కు చంద్రబాబు నాయుడు వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. "నా గెలుపు కోసం తెలంగాణలోని కార్యకర్తలు, నాయకులు ప్రత్యక్షంగా, పరోక్షంగా పని చేశారు. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించింది తెలంగాణ గడ్డపైనే అని గుర్తు చేశారు. అధికారం కోసం ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాలేదని చంద్రబాబు నాయుడు గారు తెలిపారు. తెలుగు జాతికి అన్యాయం జరుగుతుంటే కాపాడుకోవాలన్న ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజల సమక్షంలోనే పార్టీకి తెలుగుదేశం అని నామకరణం చేశారని చెప్పుకొచ్చారు. ఇక్కడి కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే మళ్లీ టీడీపీకి తెలంగాణ గడ్డపై పూర్వవైభవం వస్తుందనిపిస్తోందని అన్నారు. ఉమ్మడి ఏపీ రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. తెలంగాణ, ఏపీ నాకు రెండు కళ్లు లాంటివి. రెండు ప్రాంతాల ప్రయోజనాలే లక్ష్యంగా టీడీపీ పని చేస్తోంది. తెలుగు జాతి ఐకమత్యంగా ఉండాలనే ఆలోచించా... చివరి రక్తం బొట్టు వరకూ తెలుగుజాతి కోసం పని చేస్తానని ఈ సంధర్బంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

### తెలుగుజాతి ఉన్నంత వరకు తెలుగుజాతి ఉంటుంది

తెలుగు జాతికి ఎన్టీఆర్ గౌరవం తెచ్చారు. తెలుగు వారిని ప్రపంచానికి చాటి చెప్పి ఆత్మగౌరవాన్ని పెంచారు. కరణం, పటేల్ పట్వారీ వ్యవస్థలను అన్న ఎన్టీఆర్ గారే రద్దు చేసి అనేక సంస్కరణలను తెలంగాణ ప్రజల కోసం తీసుకొచ్చారు. పటేల్, పట్వారీ వ్యవస్థలను రద్దు చేయడంతో తెలంగాణ ప్రజలకు పూర్తి స్థాయిలో స్వాతంత్ర్యం వచ్చిందన్న సంతోషంలో ఉన్నట్లు చంద్రబాబు గారు పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వెనకబడిన వర్గాలు బాగు పడ్డాయంటే అది ఎన్టీఆర్ చొరవతోనే అని గుర్తు చేసిన ఆయన పరిపాలనలో అనేక సంస్కరణలు తెచ్చి సంక్షేమానికి నాంది పలికినట్లు వివరించారు. 2004 నుండి 20 ఏళ్ల పాటు తెలంగాణలో అధికారంలో లేకపోయినా కార్యకర్తల్లో పట్టుదల ఏమాత్రం తగ్గలేదని అన్నారు. టీడీపీ పట్ల కార్యకర్తల్లో రోజురోజుకూ అభిమానం పెరుగుతోందని.. నాయకులు పోయినా కార్యకర్తలు ఇప్పటికీ పసుపు జెండాని విడవలేదని అన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం జెండా ఈ ప్రాంతంపై రెపరెపలాడుతుంది. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ ఉంటారని హర్షం వ్యక్తం చేశారు.

### ఎన్టీఆర్, పీవీ తెలుగుగడ్డపై పుట్టిన వారే

తెలుగుజాతి కూడా అనేక సంక్షోభాలను ఎదుర్కొంది. నాతో పాటు నాయకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. అయినా తిరుగులేని శక్తిగా ఎదిగాం. నన్ను ఏ కారణం లేకుండా జైల్లో పెట్టారు. నా అరెస్టు సమయంలో హైదరాబాద్ లో మీరు చూపించిన చొరవ ఎప్పుడూ మర్చిపోలేను. గచ్చిబౌలిలో లక్షల మంది వచ్చి మద్దతుగా నిలిచారు. నేను చేసిన అభివృద్ధికి గాను సంఘీభావం ప్రకటించారు. తెలుగుజాతి ఎప్పుడూ ఎన్టీఆర్ ను మర్చిపోదని అన్నారు. దేశానికి దశదిశను చూపిన వ్యక్తి పీవీ నరసింహారావు గారిని మననం చేసుకున్న చంద్రబాబు నాయుడు, ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంతో పాటు సంపద సృష్టి ఆయన కాలంలోనే ప్రారంభమైందని గుర్తు చేశారు. ఎన్టీఆర్, పీవీ తెలుగుగడ్డపైనే పుట్టారు. రాజకీయమంటే సొంత వ్యాపారం చేసుకోవడం, భావోద్వేగాలను రెచ్చగొట్టడం కాదు..ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకురావడం నిజమైన రాజకీయమని వీరిరువురు నిరూపించినట్లు చెప్పారు.

### కలిసి పని చేస్తే రెండు రాష్ట్రాలకు లాభం

టీడీపీ ముందు..తర్వాత తెలుగు వారి చరిత్రను పరిశీలించవచ్చు. 1995 ముందు ఒక్కసారి హైదరాబాద్ ను చూడండి. హైటెక్ సిటీతో హైదరాబాద్ నూ అభివృద్ధి చేశాం. నేడు హైదరాబాద్ దేశంలోనే నెంబర్ వన్. దీనికంటే నాకు ఏం తృప్తి కావాలి? ఔటర్ రింగ్ రోడ్డు పనులు కూడా నాడు నేనే ప్రారంభించా. విమానాశ్రయాన్ని ముందు చూపుతో నిర్మించాం. నాలెడ్జ్ ఎకానమీకి నాంది పలికాం. నేడు నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా హైదరాబాద్ నిలిచింది. తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బీఆర్ఎస్ అభివృద్ధిని కొనసాగించాయి. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కూడా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారు. రెండు రాష్ట్రాల మధ్యనున్న సమస్యలు పరిష్కరించుకుందామని నేనే రేవంత్ రెడ్డికి లేఖ రాశానని అన్నారు. మనం విడిపోయినా సమస్యలపై అన్నదమ్ముల్లా పోరాడి ఐకమత్యంగా ఉండాలని చంద్రబాబు నాయుడు సూచించారు. కలిసి పని చేస్తే రెండు రాష్ట్రాలు లబ్ధిపొందుతాయని అన్నారు. ఏ సమస్య వచ్చినా జాతి ప్రయోజనాలను కాపాడటానికి తాను ముందుంటానని హామీ ఇచ్చారు. గొడవలు పెట్టుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని కొందరు అంటున్నారు. గొడవలు పెట్టుకుంటే నీళ్లు రావు, సమస్యలు పరిస్కారం కావు, అభివృద్ధి జరగదు..లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని.. సానుకూల చర్చల ద్వారానే ముందుకు నడవాలి హితవు పలికారు. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరిస్తే అంతకంటే ఉత్తమం మరొకటి లేదు. అభివృద్ధి రాజధానితో ప్రారంభమైతే రాష్ట్రం నలుమూలలకు విస్తరిస్తుంది. తలసరి ఆదాయం విభజన సమయంలో 35 శాతం వ్యత్యాసం ఉంది. 2014 నుండి 2019 వరకు కష్టపడి 27 శాతానికి తగ్గించాను. తర్వాత వచ్చిన విధ్వంస ప్రభుత్వం వల్ల మళ్లీ 44 శాతానికి పెరిగింది. విభజనతో జరిగిన నష్టం కంటే గత ప్రభుత్వ పాలన వల్లే ఎక్కువ నష్టం కలిగిందని చంద్రబాబు నాయుడు గుర్తు చేశారు. దేశంలోనే అత్యంత అధికంగా తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. ఏపీ ఇబ్బందుల్లో ఉంది. మళ్లీ ఏపీని కూడా గట్టెక్కించే బాధ్యత తీసుకుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నాడు విజన్ గురించి మాట్లాడితే ఎగతాలి చేశారు... విజన్ 2020 అంటే 420 అని మాట్లాడారు. 2047 నాటికి మన దేశం ప్రపంచంలోనే నెంబర్-1 గా ఉంటుంది. వికసిత్ భారత్ లో నెంబర్ వన్ గా తెలంగాణ, ఏపీ ఉంటాయని ఆశాభావం వ్యక్తి చేశారు. ఉద్యోగాలు చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి రావాలని తెలుగు ప్రజలను కోరుతున్నాను. గ్లోబల్ సిటిజన్స్ గా మన తెలుగుజాతి ఉంటుంది. అన్ని వ్యవస్థల్లో తెలుగుజాతి నెంబర్ వన్ గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

### ఎవరికీ ఇవ్వని గౌరవం తెలుగు జాతి నాకు ఇచ్చింది

ఏ నాయకుడికీ ఇవ్వని గౌరవం తెలుగుజాతి నాకు ఇచ్చింది. ఉమ్మడి ఏపీలో 9 యేళ్లు సీఎంగా ఉన్నాను. పదేళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నా. నాకు మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగు గడ్డపైనే పుడతాను. రాష్ట్రాల సమస్యల పరిష్కారానికి త్వరలో కమిటీ వేస్తాం. రాజకీయాలు ఎలా ఉన్నా జాతి ప్రయోజనాలే ముఖ్యంగా ఉండాలి. తెలుగునేలపై నేను తిరగని ప్రాంతం లేదు. అదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు తెలియని ఊరు లేదు. నా జీవితంలో చివరి రక్తం బొట్టు వరకూ ప్రజలకు ఏం చేయాలో చేస్తూనే ఉంటానని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మొన్నటి ఏపీ ఎన్నికల్లో వినూత్నంగా ఆలోచించా. యువతకు అవకాశాలు కల్పించాను. ప్రజలు కూడా బ్రహ్మరథం పట్టారు. తెలుగుదేశం చరిత్రలో ఇంతటి విజయం మునుపెన్నడూ చూడలేదు. వచ్చిన సునామీలో నాటి విధ్వంసకర ప్రభుత్వం కొట్టుకుపోయింది. ప్రజాస్వామ్యంలో రాజులు, నియంతులు లేరు... విర్రవీగితే ఎక్కడికి పంపాలో ప్రజలకు బాగా తెలుసు... ప్రజలకు సేవకులమే తప్ప...పెత్తందారులం కాదని ఇందుమూలంగా చెప్పారు. సీబీఎన్ 1995...2024 కాదు. 1995లో ఏవిధంగా పని చేశానో అదే విధంగా చేస్తా. ఆకస్మిక తనిఖీలతో తెల్లవారు జామున తిరిగి సమస్యలు పరిష్కరించాను. శ్రమదానం, జన్మభూమితో పాటు ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. సైబరాబాద్ నిర్మించి అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్ ను తీసుకొచ్చామని గుర్తు చేశారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net